విలేకరులు కావలెను

చట్టం మీ చుట్టం
జాతీయ తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే
చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల
వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999



# చట్టం మీ చుట్టం

జాతీయ తెలుగు దిన పత్రిక


## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఘనంగా వీడ్కోలు



**హైదరాబాద్,మార్చి9 (చట్టం) న్యూస్ :** మహారాష్ట్ర గవర్నర్ గా బదిలీపై వెళు_న్న సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ , కుటుంబ సభ్యులకు ప్రభుత్వం

మిగతా 2వ పేజీలో..


సంపుటి : 14 ● సంచిక : 57 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi మంగళవారం 10 మార్చి 2026 ● పేజీలు : 8 ● వెల 2/-


## చమురు ధరలతో మార్కెట్ల కుదేలు

### రూపాయి విలువ పడడంతె దేశీయ మార్కెట్లపై ప్రభావం



**న్యూఢిల్లీ,మార్చి9 (చట్టం) న్యూస్ :**పశ్చిమాసియాలోని ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లలో చమురు ధరలు భగ్గుమంటున్నాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర వంద డాలర్లు దాటింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు దిగుమతిదారు అయిన భారత్‌పై తీవ్ర ప్రభావం పడుతుందనే అంచనాలు మదుపర్లను కలవరపెడుతున్నాయి. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లు తీవ్ర ఒత్తిడిలో ఉండడం, డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి భారీగా పతనమవడం దేశీయ సూచీలపై నెగిటివ్ ప్రభావం చూపిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాల్లో కదలాడుతున్నాయి. గత సెషన్ ముగింపు (78,918)తో పోల్చుకుంటే

మిగతా 2వ పేజీలో..

## ఏఐ మీద కాదు ప్రజారోగ్యం మీద దృష్టి పెట్టండి

### పాలకల్తీ బాధితులను ఆస్పత్రిలో పరామర్శించిన షర్మిల

**అమరావతి,మార్చి9 (చట్టం) న్యూస్ :** కల్తీ పాలు తాగిన ఘటనలో చికిత్స పొందుతున్న బాధితులను సోమవారం రాజమండ్రి ఆసుపత్రిలో ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యం గురించి తెలుసుకొని, బాధిత కుటుంబాలను ఓదర్చారు. ఈ ఘటనలో 11 మంది మరణించగా, ఇంకా 9 మంది ప్రాణాలతో కొట్టుమిట్టాడటం చూస్తే, రాష్ట్రంలో కనీసం స్వచ్ఛమైన పాలు కూడా అందించడంలో నిఘా పెట్టలేని ప్రభుత్వం ఉంటే ఎంత ఊడితే ఎంత అంటూ మండిపడ్డారు. ఏఐ మీద పెట్టే శ్రద్ధలో పావు వంతైనా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజారోగ్యం మీద పెట్టాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. జనాభా

మిగతా 2వ పేజీలో..



# శ్రీవారికి అపచారం చేస్తే ఊరుకునేది లేదు

- లడ్డూ కల్తీపై ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు
- గతంలో జరిగిన పొరపాట్లు లేకుండా పట్టాదార్ పాస్ పుస్తకాలు
- నంద్యాల జిల్లా పర్యటనలో సిఎం చంద్రబాబు

**నంద్యాల,మార్చి9 (చట్టం) న్యూస్ :** శ్రీవారికి అపచారం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని, మతవిద్వేషాలను రెచ్చగొట్టాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు హెచ్చరించారు. లడ్డూ కల్తీపై ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సోమవారం డోన్ నియోజకవర్గంలోని కొత్తబురుజు గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటించారు. రైతులకు నూతన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పాస్‌పుస్తకాలు, సర్వే రాళ్లపై జగన్ ఫొటోలు ఉండటం ఏంటి అని ప్రశ్నించారు. ఇదేంటని అడిగితే బాధితులపైనే కేసులు పెట్టారని విమర్శించారు. వైసీపీ హయాంలో జరిగిన




తప్పులను సరిచేస్తున్నామని చెప్పారు. రికార్డులు తారుమారు చేయకుండా పకడ్బంధీగా పాస్‌పుస్తకాలు ఇస్తున్నామని, క్యూఆర్ కోడ్‌తో పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎవరు తప్పు చేసినా వెంటనే తెలుస్తుందన్నారు. ఒక్కపైసా కూడా అవినీతి లేకుండా పట్టా ఇప్పించే బాధ్యత తమదని స్పష్టం చేశారు. సమస్యలన్నీ పరిష్కరించాకే కొత్త పాక్ బుక్స్ ఇస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఎక్కడా తప్పులు జరగకుండా చూస్తామని సీఎం అన్నారు. గత ఐదేళ్లు దుర్మార్గ పాలన సాగిందని సీఎం విమర్శించారు.



ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీవారి ప్రసాదాన్ని కూడా కల్తీ చేశారని సీఎం ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వం తిరుమల పవిత్రతను దెబ్బతీసే ప్రయత్నం చేసిందని విమర్శించారు. సీబీఐ రిపోర్ట్ ఇచ్చినా లడ్డూ కల్తీపై తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తిరుమలపై దృష్టి పెట్టానని సీఎం తెలిపారు. కల్తీ మద్యంతో

మిగతా 2వ పేజీలో..

## జగన్ ఐదేళ్ల పాలన చెత్త పాలన

### విమర్శలు గుప్పించిన మంత్రి నారాయణ

**నెల్లూరు,మార్చి9 (చట్టం) న్యూస్ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం చెత్త ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లపాటు చెత్తపాలన సాగించారని సెటైర్లు గుప్పించారు. సోమవారంనెల్లూరు జిల్లాలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో

మిగతా 2వ పేజీలో..

## అత్యున్నతంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ

- ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేలా ప్రణాళికలు
- ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ
- క్రీడాశాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,మార్చి9(చట్టం) న్యూస్ :** అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి సూచించారు. వర్సిటీ నిర్మాణాలకు సంబంధించిన పలు డిజైన్లను పరిశీలించారు. దీనికి సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. అన్ని సదుపాయాలతో స్పోర్ట్స్ వర్సిటీ నిర్మాణాలు ఉండాలి. ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఒలింపిక్స్‌లో తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటేలా చర్యలు తీసుకోవాలి. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియాన్ని ఆధునికీకరించాలి. అదేవిధంగా గచ్చిబౌలి ఔట్‌డోర్ స్టేడియాన్ని పునరుద్ధరించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. క్రీడాశాఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌకర్యాల కల్పనపై అధికారులతో చర్చించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌకర్యాల కల్పన, అన్ని

మిగతా 2వ పేజీలో..

## సొంత చెల్లెళ్లకు న్యాయం చేయలేని వ్యక్తి

### ఆడవాళ్ల గురించి మాట్లాడితే విడ్డూరంగా ఉంది
### జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి సవిత

**శ్రీసత్యసాయి,మార్చి9 (చట్టం) న్యూస్** సొంత తల్లి, చెల్లికి, చిన్నాన్న కుమార్తెకు న్యాయం చేయని వ్యక్తి వైఎస్ జగన్ అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అభివర్ణించారు. ఇంట్లో వారిని బజారు పాలు చేశారంటూ జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై మంత్రి సవిత మరోసారి నిప్పులు చెరిగారు. సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో

మిగతా 2వ పేజీలో..



## తిరుమల లడ్డూకు నెయ్యి కొరత లేదు

### అందుబాటులో తయారీకి కావాల్సినంత నెయ్యి   తప్పుడు ప్రచారలను ఖండించిన టిటిడి

**తిరుమల,మార్చి9 (చట్టం) న్యూస్ :** శ్రీవారి లడ్డూ ప్రసాదాల తయారీకి అవసరమైన నెయ్యి నిల్వలు సరిపడా ఉన్నాయని తిరుమల తిరుపతి దేవస్థానం టిటిడి బోర్టు స్పష్టం చేసింది. తితిదే వద్ద నెయ్యి నిల్వలు సరిపడా లేవని, లడ్డూ ప్రసాదాల తయారీలో అంతరాయం ఏర్పడుతోందని ఇటీవల కొందరు సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారం చేయడంపై తితిదే స్పందించింది. ఇలా అసత్య ప్రచారం చేయడం సరికాదని తితిదే పేర్కొంది. లడ్డూల తయారీకి అవసరమైన నెయ్యి కొనుగోలు విధానం మూడంచెలుగా జరుగుతోంది. ఒకే సంస్థపై ఆధారపడకుండా మూడు వేర్వేరు సంస్థల ద్వారా

మిగతా 2వ పేజీలో..

## తిరుపతి జిల్లాలో విషాద ఘటన

### కరెంట్ తీగలకు రెండు ఏనుగులు బలి



**తిరుపతి,మార్చి9 (చట్టం) న్యూస్ :** జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఎర్రావారి పాలెం మండలంలోని నెరబైలు అడవికి సమీపంలో వేటగాళ్లు వేసిన కరెంట్ ఉచ్చులో చిక్కి రెండు ఏనుగులు మృతిచెందాయి. ఈ ఘటన సోమవారం ఉదయం వెలుగులోకి రావడంతో స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం, ఎర్రావారి పాలెం ద

మిగతా 2వ పేజీలో..

## వెలుగుమట్ల బాధితులతో కవిత ధర్నా

- ఖమ్మం జడ్పీ కూడలిలో ఆందోళన
- ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం
- కవితను అరెస్ట్ చేసిన పోలీసులు

**ఖమ్మం,మార్చి9 (చట్టం) న్యూస్ :** ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం నగరంలోని అంబేడ్కర్ భవనంలో వెలుగుమట్ల బాధితులను ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటివరకూ బాధితులకు ప్రభుత్వం అండగా లేదని విమర్శించారు. ప్రభుత్వం తరఫున వారికి వైద్య సహాయం కూడా అందలేదన్నారు. అనంతరం ఖమ్మం జడ్పీ కూడలిలో కవిత ఆందోళనకు దిగారు. వెలుగుమట్ల

మిగతా 2వ పేజీలో..



# శ్రీవారికి అపచారం చేస్తే ఊరుకునేది లేదు









**మొదటి పేజీ తరువాయి..**

చాలా మంది చనిపోయేలా చేశారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. హంద్రీనీవాతో తాగునీరు, కుప్పానికి కూడా నీళ్లు ఇచ్చామని చెప్పారు. రాయలసీమలో ప్రతి ఎకరానికి నీళ్లు ఇవ్వాలనేది తన సంకల్పమని పేర్కొన్నారు. మాజీ మంత్రి వివేకాను దారుణంగా చంపారని.. నాన్న లేరు చిన్నాన్న కూడా లేరంటూ డ్రామాలు ఆడారని సీఎం విమర్శించారు. నారాసుర రక్తచరిత్ర అంటూ తన చేతిలో కత్తి పెట్టారని ఆరోపించారు. జగన్ మాటలు నమ్మి 2019లో తనకు ఓటు వేయలేదని చెప్పారు. తప్పును కప్పిపుచ్చుకోవడానికి ఎదురుదాడి చేస్తున్నారని ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేశారు.
డబ్బు మీద ఆశతో ఒక్కరి కంటే ఎక్కువ మందిని కనడం లేదని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పుడు ఇద్దరి కంటే ఎక్కువ మందిని కనాల్సిన అవసరం వచ్చిందని తెలిపారు. పెద్ద కుటుంబానికి ఎక్కువ సహాయం చేసేలా పథకాలు తీసుకొస్తామన్నారు. రైతే రాజు కావాలని.. రైతు అప్పులపాలు కావడానికి వీల్లేదన్నారు. దీపం పథకం ద్వారా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని అన్నారు. గత పాలనకు ఈ పాలనకు తేడా ఏంటో ప్రజలే గమనించాలన్నారు. ఇప్పుడు రాష్ట్రానికి పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు పూర్కొన్నారు. కాగా.. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హార్టికల్చర్ పంటల ఉత్పత్తుల స్టాళ్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఫ్రూట్ కవర్ల వాడకం వల్ల పండ్లకు మంచి ధర లభిస్తుందని హార్టికల్చర్ అధికారులు తెలిపారు. దీనిపై రైతులకు మరింత అవగాహన కల్పించాలని సీఎం అధికారులకు ఆదేశించారు. కవర్ తొడిగిన పండ్ల నాణ్యతను, కవర్ లేని పండ్ల నాణ్యతను సీఎం స్వయంగా పరిశీలించారు. జిల్లాలో మంచి రేట్లు రావడానికి వివిధ వెరైటీల పంటలను ప్రోత్సహించాలని సూచించారు. భూగర్భ జలాల స్థాయిలు పెరిగేలా నీటి సంరక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

# తిరుపతి జిల్లాలో విషాద ఘటన

**మొదటి పేజీ తరువాయి..**

మండలం నెరబైలు అడవికి సమీపంలోని సాయిబులపల్లె ప్రాంతంలో వేటగాళ్లు అక్రమంగా కరెంట్ ఉచ్చులు వేశారు. అడవిలో నుంచి మేత కోసం పొలాల వైపు వచ్చిన రెండు గజరాజులు ఆ కరెంట్ ఉచ్చులో చిక్కి తీవ్ర షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలుస్తోంది. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. వేటగాళ్లు ఉద్దేశపూర్వకంగా కరెంట్ ఉచ్చు పెట్టడం వల్లనే ఈ ఘటన జరిగి ఉండవచ్చని అటవీ శాఖ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. అలాగే ఈ ఘటనకు కారణమైన వేటగాళ్లను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ అధికారులు వెల్లడించారు.

# చమురు ధరలతో మార్కెట్ల కుదేలు

**మొదటి పేజీ తరువాయి..**

సోమవారం ఉదయం దాదాపు 2000 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత పతనమైంది. మరో ఆరు వందల పాయింట్లు కిందకు వెళ్లింది. చాలా రోజుల తర్వాత సెన్సెక్స్ 70,000 పాయింట్ల దిగువకు పడిపోయింది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 2037 పాయింట్ల నష్టంతో 76,881 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా భారీగా నష్టపోయింది. 2.5 శాతానికి పైగా పడిపోయింది. ప్రస్తుతం 624 పాయింట్ల నష్టంతో 23,826 వద్ద కదలాడుతోంది. సెన్సెక్స్, నిఫ్టీలో ఎమ్‌సీఎక్స్ ఇండియా, కోల్ ఇండియా మొదలైన షేర్లు మాత్రమే స్వల్ప లాభాల్లో ఉన్నాయి . ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, యూనో మిండా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్బీఐ, హిందుస్థాన్ పెట్రో మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 1587 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 2280 పాయింట్ల నష్టంతో ఉంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 92.32గా ఉంది.

# అత్యున్నతంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ

**మొదటి పేజీ తరువాయి..**

రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై చర్చించారు. ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా రాష్ట్రంలో అన్ని సౌకర్యాలతోపాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాలు ఉండాలని సీఎం అన్నారు. గచ్చిబౌలి ఔట్ డోర్ స్టేడియంను పునరుద్ధరించడం తో పాటు, స్టేడియం ఆవరణలో ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ కాంప్లెక్స్, హాస్టల్ భవనాలు, అన్ని రకాల క్రీడా మైదానాలు, శిక్షణకు అవసరమైన ఇతర సౌకర్యాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా నిర్మాణాలకు సంబంధించి పలు డిజైన్లను పరిశీలించారు. డిజైన్లకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేసారు. ఒలంపిక్స్, కామన్ వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా, ఒలంపిక్స్ లో తెలంగాణ క్రీడాకారుల సత్తా చాటడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.
నగరంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, ఎల్బీ స్టేడియం, సరూర్ నగర్ స్టేడియంలను భవిష్యత్ అవసరాలు, శిక్షణ, పోటీలకు అనుగుణంగా ఆధునీకరించాలని అధికారులను ఆదేశించారు. మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేంనరేందర్ రెడ్డి, శాప్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శ్రీనివాస రాజు, శేషాద్రి, ఎండీ సోనీ బాలదేవి, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి. కిషోర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎఐ మీద కాదు ప్రజారోగ్యం మీద దృష్టి పెట్టండి

**మొదటి పేజీ తరువాయి..**

కనమని చెప్పడం కాదు. ఉన్న వాళ్లకు ప్రజారోగ్యంపై భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాజమండ్రి కల్తీ పాల ఘటనలో సంభవించిన 11 మరణాలు ప్రభుత్వం చేసిన హత్యలేనని ఆరోపించారు. చనిపోయిన కుటుంబాలకు 25 లక్షల పరిహారం ఇవ్వాలని, చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆమె డిమాండ్ చేవారు. రాష్ట్రంలో పాలు కల్తీ, నెయ్యి కల్తీ, మద్యం కల్తీ, వాగ్దానాలు కల్తీ. మొత్తం పాలనే కల్తీ అని విమర్శించారు. 11 ఏళ్లుగా లైసెన్స్ లేకుండా వరలక్ష్మి డైరీ నడుస్తుంటే చర్యలేవి ? తనిఖీలు ఎక్కడ ? అంటూ ప్రశ్నించారు. ఈ ఘటన యాదృచ్ఛికం కాదు .. పూర్తి నిర్లక్ష్యమని అన్నారు. సైతాన్ సైన్యానికి ఆపద వస్తే తప్పా జగన్ మోహన్ రెడ్డి సైతం బయటకు రారని ఆరోపించారు.

# గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఘనంగా వీడ్కోలు

**మొదటి పేజీ తరువాయి..**

ఘనంగా వీడ్కోలు పలికింది. బేగంపేట ఎయిర్ పోర్ట్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాను అందజేసి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారితో కరచాలనం చేసి ఆత్మీయంగా పలకరించారు.

# జగన్ ఐదేళ్ల పాలన చెత్త పాలన

**మొదటి పేజీ తరువాయి..**

మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఏపీలో కోటి 53లక్షల టన్నుల చెత్త నిల్వలు పేరుకుపోయాయని అన్నారు. మొత్తం చెత్తని క్లియర్ చేయమని సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రి నారాయణ అన్నారు. ఇప్పటికీ కోటీ 15లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేశామని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 10 వేస్ట్ ఎనర్జీ పవర్ ఎ÷-లాంట్లు మొదలుపెట్టామని.. వాటిలో రెండు పూర్తి చేశామని స్పష్టం చేశారు. జగన్ హయాంలో మిగిలిన వాటిని పూర్తిచేసి ఉంటే, ఈ పరిస్థితి ఉండేది కాదని చెప్పుకొచ్చారు. ఏపీలోని ప్రధాన నగరాల్లో పీపీపీ పద్ధతిలో వేస్ట్ ఎనర్జీ పవర్ ఎ÷-లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# తిరుమల లడ్డూకు నెయ్యి కొరత లేదు

**మొదటి పేజీ తరువాయి..**

నెయ్యి సరఫరా జరుగుతోంది. అందుకు తితిదే ముందుస్తు చర్యలు చేపట్టింది. ప్రస్తుతం భక్తులకు పంపిణీ చేయడానికి సుమారు 7 లక్షల లడ్డూ ప్రసాదాలు సిద్ధంగా ఉన్నాయి. వేసవి సెలవుల నేపథ్యంలో తిరుమలలో భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. తితిదే వద్ద నెయ్యి నిల్వలు లేవని, శ్రీవారి కైంకర్యాలు, లడ్డూ ప్రసాదాల తయారీకి ఆటంకం కలుగుతోందని వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దు' అని భక్తులకు విజ్ఞప్తి చేసింది.

# గిరిజన ఉత్పత్తులకు మద్దతు ధరలు

### కేంద్రంతో గిరిజన కార్పోరేషన్ ఒప్పందం

న్యూఢిల్లీ,మార్చి : తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన రైతులు సేకరించిన మైనర్ ఫారెస్ట్ ప్రొడ్యూస్ కి కనీస మద్దతు ధర అందించడానికి భారత ప్రభుత్వం, తెలంగాణ గిరిజన్ కోఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ వైస్-ఛైర్మన్ / మేనేజింగ్ డైరెక్టర్ సబ్యసాచి ఘోష్, న్యూఢిల్లీలోని ట్రైఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. రాజమురుగన్, ఎంఓయూపై సంతకం చేశారు. నిర్దేశిరచిన మార్గదర్శకాల ప్రకారం ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి కేంద్ర స్థాయిలో నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది, గిరిజన సంక్షేమ శాఖ కింద ఉన్న తెలంగాణ గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ రాష్ట్ర స్థాయిలో అమలు సంస్థగా పనిచేస్తుంది. అవగాహన ఒప్పందంపై సంతకం చేయడంతో, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఒక కార్యక్రమం నెరవేరింది. ప్రధానంగా చిన్న అటవీ ఉత్పత్తుల సేకరణపై ఆధారపడిన గిరిజన రైతులు కనీస మద్దతు ధర ఏర్పాటు ద్వారా గణనీయంగా ప్రయోజనం పొందుతారు. ÷ూష్ట్రంలోని ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీల అధికార పరిధిలో అవసరమైన గోడౌన్లు మరియు హాత్ బజార్ల నిర్మాణానికి మద్దతు ఇస్తుంది .

# వెలుగుమట్ల బాధితులతో కవిత ధర్నా

**మొదటి పేజీ తరువాయి..**

బాధితులకు న్యాయం చేయాలంటూ ధర్నా నిర్వహించారు. బాధితులతో కలిసి జడ్పీ కూడలిలో రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని సర్ది చెప్పడంతో ఆమె నిరసనను విరమించుకున్నారు. ఈ క్రమంలో ఖమ్మం జిల్లాలోని జడ్పీ సెంటర్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వెలుగుమట్ల భూదాన్ యజ్ఞ బోర్డు భూముల నిర్వాసితులతో కలిసి ఆందోళనకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత దిగారు. ఈ క్రమంలో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. కవితతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఛైర్మన్ విశారదన్, పలువురు ఆందోళనకారులను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. ఖమ్మం నగరంలో వెలుగుమట్ల ప్రాంతానికి చెందిన భూదాన్ యజ్ఞ బోర్డు భూముల నిర్వాసితులతో కలిసి కవిత సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగింది. అక్కడికి చేరుకున్న అనంతరం కవిత అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ ర్యాలీ అనంతరం నిర్వాసితులు ఖమ్మం జడ్పీ సెంటర్ వద్ద ఆందోళనకు దిగారు.
తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వారు నిరసన వ్యక్తం చేశారు. ఆందోళనలో భాగంగా కొంతమంది నిర్వాసితులు రాస్తారోకో నిర్వహించి వాహనాలను అడ్డుకున్నారు. దీంతో జడ్పీ సెంటర్ పరిసరాల్లో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు భారీగా మోహరించారు. ఉద్రిక్త పరిస్థితులు తలెత్తడంతో పోలీసులు ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఛైర్మన్ విశారదన్‌తో పాటు పలువురు నిర్వాసితులను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం కవితను నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆందోళనల నేపథ్యంలో ఖమ్మం జడ్పీ సెంటర్ పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు చర్యలు చేపట్టారు.

# రక్తదానం-జీవనదానం

**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం మార్చి 9 చట్టం ప్రతినిధి :** రక్తదానం.. ప్రాణదానంతో సమానమని హెచ్ ఫౌండేషన్ కో-ఛైర్మన్ మరియు మేనేజింగ్ ట్రస్టీ మొగులూరి ఎలిజబెత్ రాణి తెలిపారు. ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెం లోని కుశలవా ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌లో హెచ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో సోమవారం "రక్తదానం -- జీవనదానం" పేరుతో రక్తదాన శిబిరం నిర్వహిచారు.
ఈ కార్యక్రమంలో సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 300 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా హెచ్ ఫౌండేషన్ కో-ఛైర్మన్ మరియు మేనేజింగ్ ట్రస్టీ మొగులూరి ఎలిజబెత్ రాణి మాట్లాడుతూ... తల సేమియా వ్యాధితో చిన్నారులు రక్తం దొరక్క ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.
రక్తదానం మహాదానం అని, సమాజంలో మరింత మంది యువత మరియు సంస్థలు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధన్ మోహన్, వారి వైద్య బృందం పాల్గొని రక్త సేకరణ ప్రక్రియను నిర్వహించారు. హెచ్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు టి. రేఖ, సోఫియా, స్వర్ణకుమారి, ప్రత్యూషా, జ్యోతి కార్యక్రమంలో పాల్గొన్నారు.




# చిన్నారులకు అంగన్వాడి కేంద్రం మూడులో అక్షరాభ్యాసం వేడుక ఘనంగా నిర్వహించారు.



**పెగడపల్లి మార్చ్ 09(చట్టం న్యూస్):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిధిలోని అయితుపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం మూడులో చిన్నారులకు అక్షర అభ్యసం సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు మెంబర్స్ ఆధ్వర్యంలో మేకల అంజమ్మ-మల్లయ్య, గోలి సంజీవరెడ్డి, పలుమారు రమ - గంగాధర్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మిర్యాని, ఆయా విజయలక్ష్మి, వార్డ్ మెంబర్లు, పద్మ- సాగర్, ద్యావ సరోజన- వెంకట్ రెడ్డి, కూన కుమార్, ఆశ వర్కర్,విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

----------



# సొంత చెల్లెల్కకు న్యాయం చేయలేని వ్యక్తి

**మొదటి పేజీ తరువాయి..**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సవిత మాట్లాడుతూ.. వైఎస్ జగన్ మహిళల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నిండు అసెంబ్లీలో తల్లి లాంటి నారా భువనేశ్వరిని అవమానించారంటూ మండిపడ్డారు.
తాడేపల్లి, పులివెందులలో మహిళలపై జరిగిన అత్యాచారాలు, దారుణాలు అంతా చూశారన్నారు. మహిళా ద్రోహి సీఎం చంద్రబాబు అంటూ జగన్ మాట్లాడడం దుర్మార్గమని పేర్కొన్నారు. ప్రశ్నిస్తే మహిళలపై కూడా కేసులు పెట్టారంటూ సీఎంగా జగన్ వ్యవహరించిన తీరును ఈ సందర్భంగా మంత్రి సవిత తూర్పారబట్టారు. హిందువులు, మహిళలు, బీసీల అభివృద్ధి అంటే సరిపోదంటూ జగన్‌కు చురకలంటించారు. మీ హయాంలో జరిగిన అరాచకాలపై నివేదిక తయారు చేసి గవర్నర్‌కు ఇప్పటికే అందజేశామన్నారు. ÷ాయలసీమ సాగునీటి గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నేతలకు లేదని కుండ బద్దలు కొట్టారు. వారు రాయలసీమ ద్రోహులున్నారు. ఏ రోజు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదంటూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డైవర్షన్ పాలిటిక్స్ కోసం వైసీపీ నాయకులు సభలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. అయితే ప్రజలు, మహిళలు చాలా క్లారిటీగా ఉన్నారు. మహిళా సాధికారత గురించి ఆలోచించింది పూలే ఆ తర్వాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ అని మంత్రి సబితా తెలిపారు. ప్పుడు ఎన్టీఆర్ తర్వాత చంద్రబాబు మాత్రమే మహిళా సాధికారత కోసం పని చేస్తున్నారని స్పష్టం చేశారు. మహిళలకు అన్ని అంశాల్లో ప్రాధాన్యత కల్పించింది సీఎం చంద్రబాబేనని పేర్కొన్నారు. ప్రతి ఇంటా మహిళా ఎంటర్ ప్రెన్యూర్ రావాలన్నదే చంద్రబాబు లక్ష్యమని స్పష్టం చేశారు.

# ఆధార్ కార్డు నమోదు కార్యక్రమం, మండల విస్తరణ అధికారి సుజాత

**నార్పల మార్చి 9, (చట్టం) న్యూస్ :** నార్పల మండల కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం నందు9-3-2026 నుండి,13-3-2026, వరకు అనగా నాలుగు రోజులపాటు ఆధార్ అప్డేట్ మరియు కొత్త ఆధార్ కార్డుల నమోదు కార్యక్రమం నిర్వహించబడుతున్నది. కాబట్టి మీ,ఆధార్ కార్డులో చేర్పులు మార్పులు, చేయించుకోవాల్సిన వారు మరియు కొత్తగా ఆధార్ కార్డు నమోదు చేయించుకోవాల్సిన వారు అవసరమైన పత్రాలు తీసుకొని వచ్చి ఆధార్ కార్డు నమోదు కార్యక్రమం చేయించుకోవాల్సిందిగా మండల విస్తరణ అధికారి సుజాత తెలియజేశారు



# ఇరాన్‌తో ఎలాంటి డీల్ ఉండదు

## ప్రపంచం నెత్తిన చమురు సంక్షోభం !

చమురు ధరలు దారుణంగా పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. ఇరాన్‌పై యుద్ధం కారణంగా భారత్ సహా అనేక దేశాలు ఇంధన సమస్యలు ఎదుర్కోబోతున్నాయి. ఇప్పటికే గ్యాస్ ధరలు పెంచేశారు. సిలిండర్‌పై 80 రూపాయాలు పెరిగింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో కేవలం గృహవినయోగ సిలిండర్లనే సరఫరా చేయాలని నిర్ణయించారు. కమర్షియల్ సిలిండర్లపై ఆంక్షలు విధించారు. కేవలం గృహావసరాలకే సరఫరా చేయాలని దేశాలు ఇచ్చారు. ఇకపోతే విదేశాల్లో సైతం కార్ల ఇంధన ధరలు పెరిగాయి. అమెరికాలోనూ గ్యాస్ ధరలతో అక్కడి వారు గగ్గోలు పెడుతున్నారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం కొనసాగుతున్నది. పది రోజులుగా వరుస దాడులు జరుగుతున్నాయి. ఇది ఇంకెంత కాలం సాగుతుందో చెప్పలేం. మర్మూజ్ జలసంధి మూసివేత కారణంగా చమురు నౌకలు కదిలే పరిస్థితి లేదు. అందుకే యుద్ధంతో భారత్ చమురు దిగుమతులకు ముప్పు ఏర్పడే ప్రమాదం కనిపిస్తున్నది. యూరప్‌లో చమురు ధరలు బ్యారెల్‌కు 20 డాలర్లు పెరిగి 80 డాలర్లకు చేరింది. హోర్మోజ్ జలసంధి కూడా మూతపడితే 100 డాలర్లకు కూడా చేరే ప్రమాదం పొంచి ఉన్నదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సూయిజ్ కాలువ, ఎర్ర సముద్రం నౌకాయానా నికి తీవ్ర అంతరాయం కలుగుతున్నది. దీంతో ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం పడుతున్నది. ఈ మార్గాల్లో భారత్ రోజుకు 26 లక్షల బ్యారెల్ల చమురును దిగుమతి చేసుకుంటుంది. ఒకవేళ బ్యారెల్‌కు 10 డాలర్ల చొప్పున పెరిగితే, మొత్తం 15 బిలియన్ డాలర్ల అధిక వ్యయం అవుతుంది. పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ ఒపెక్ ఉత్పత్తిని పెంచవచ్చు. కానీ దీర్ఘకాలిక యుద్ధంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగించే ప్రమాదం ఉన్నది. అంతేకాకుండా గల్ఫ్ దేశాలకు ఆర్థిక నష్టాలు, అమెరికా ప్రతిష్ఠకు విఘాతం కలిగే పరిస్థితులు నెలకొన్నాయి. యుద్ధ వాతావరణంతో అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్‌తోపాటు పశ్చిమాసియాలోని ఆర్థిక వ్యవస్థలు, ప్రజల రోజువారీ జీవితాలను సంక్షోభం లోకి నెట్టేలా కనిపిస్తున్నది. ట్రంప్ మూర్ఖపు నిర్ణయం కారణంగా ప్రపంచం మొత్తం ఆర్థిక చక్రబంధంలో ఇరుక్కోవాలసి వస్తోంది. చమురు సరఫరా మార్గాల్లో అంతరాయల వల్ల వాటి ధరలు విపరీతంగా పెరిగి, దీర్ఘకాలికంగా ప్రతికూల ప్రభావం పడుతుంది.చమురు ధరలు పెరగడంతో వాల్‌స్ట్రీట్ 800 పాయింట్లు పడిపోయింది. పెట్రోల్, ఆహారం సహా అన్నింటి ధరలు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితులు చమురు కంపెనీలకు లాభాలు తెచ్చిపెట్టవచ్చు. కానీ ప్రజలకు ఇబ్బందులు తప్పవు. అమెరికాకు దేశీయంగా చమురు ఉత్పత్తి ఎక్కువగా ఉండటం కొంత ఉపశమనం కావొచ్చు. కానీ ఇరాన్ బలాన్ని పట్టించుకోకపోతే ఇది ఇరాక్ యుద్ధంలా పెద్ద తప్పుగా మారే ప్రమాదం ఉన్నదనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతున్నది. ఈ యుద్ధంలో అణ్వాయుధాల వినియోగం జరిగినా, రష్యా, చైనా ప్రత్యక్షంగా యుద్ధంలోకి దిగినా అత్యంత ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతుంది. ఈ యుద్ధం వల్ల జపాన్ వంటి ఆసియా దేశాలు అమెరికాపై నమ్మకం కోల్పోయి డాలర్‌కు దూరమయ్యే ప్రమాదం కూడా ఉంటుందనే అభిప్రాయాలు ఉన్నాయి. అమెరికా- ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులను తిప్పి కొట్టేందుకు ఇరాన్ చేస్తున్న ప్రతిదాడుల కారణంగానే ఉద్రిక్తతలు ఇప్పట్లో తగ్గేలా లేవు. ఇరాన్ తలొగ్గేది లేదని, లొంగిపోయేది లేదని తేల్చి చెప్పింది. ఇరాన్‌ను ధ్వంసం చేసే వరకు ట్రంప్ నిద్రపోయేలా కనిపించడం లేదు. ఇప్పటికే టర్కీ నుంచి దుబాయి వరకు అమెరికాకు చెందిన సైనిక స్థావరాలు, పోర్టులు, చమురు శుద్ధి కేంద్రాలు, విమానాశ్రయాలు ఇలా 27 ప్రాంతాలపై ఇరాను విరుచుకుపడింది. ఇవన్నీ కూడా తక్కువ ఖర్చుతో కూడిన డ్రోన్‌ల ద్వారానే జరిపినట్టు తెలిసింది. రవాణా మార్గాలపై ఈ దాడులు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దుబాయి, సౌదీ అరేబియా కూడా తీవ్రమైన కష్టాల్లో కూరుకుపోయాయి. ఇరాన్ వినియోగిస్తున్న ఆధునిక ఆయుధాలను దుబాయి, సౌదీ అరేబియా బలహీనమైన రక్షణ వ్యవస్థలు దీటుగా ఎదుర్కోలేకపోతున్నాయి. పెద్ద కంపెనీలు కార్యకలాపాలు నిలిపివేశాయి. దుబాయిలోని 50 లక్షల మంది భారతీయులపైనా ప్రభావం పడుతున్నది. ప్రస్తుత యుద్ధం కారణంగా బ్రిటన్, ఫ్రాన్స్ కాలంలో రూపొందిం చిన పాత సరిహద్దులు కూడా మారిపోయే అవకాశం ఉన్నది. సంక్షోభంగా కారణంగా గల్ఫ్ రాజ్యాల్లో నిరుద్యోగం పెరిగితే ప్రజల్లో అసంతృప్తి వెల్లువెత్తుతుంది. అమెరికా సైన్యం వెనక్కి వెళ్లిపోవాలని ఇరాక్‌లో డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. అమెరికా సైనిక స్థావరాలపై జరిగిన దాడుల పట్ల టర్కీ సంతోషం గానే ఉన్నదని కొందరు భావిస్తున్నారు. యుద్ధ వాతావరణంలో యూరప్ మాటలకే పరిమితమైందని విమర్శలు ఎదుర్కొంటున్నది. భారత్ చౌకైన రష్యా చమురుపై ఆధారపడుతున్నది. చైనా తన వాణిజ్య మార్గాలను, నౌకాశ్రయాలను రక్షించుకునేందుకు ప్రయత్నిస్తున్నది. దాడుల కారణంగా ఇరాన్ ప్రజలు తమ అత్యున్నత నాయకుడిని కోల్పోయారు. ఇరాన్ సైనిక కేంద్రాలపై అమెరికా 1,700 దాడులు చేసింది. ఇరాన్ వ్యూహాత్మకంగా ప్రతిస్పందిస్తున్నది. పర్షియన్ నాగరికతకు చెందిన దీర్ఘ చరిత్ర కారణంగా ప్రజలు ఐక్యంగా నిలుస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ఆ దేశంలో పెద్దగా కల్లోలం కనిపించడంలేదు. రష్యా, చైనా మద్దతుతో యుద్ధం నిలువగలిగితే ప్రపంచానికి అది విజయం అవుతుంది.

# ఆర్థిక సంక్షభంతో తగ్గుతున్న పసిడిధరలు

### బంగారం, వెండిపై స్వల్పంగా తగ్గుదల

న్యూఢిల్లీ,మార్చి9 : గత కొద్ది రోజులుగా తగ్గుతూ వస్తున్న బంగారం, వెండి ధరలు సోమవారం మరింత కిందకు వచ్చాయి. అంతర్జాతీయంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ బంగారం, వెండి ధరలు మాత్రం పడిపోతుండడం నిపుణులకు ఆశ్చర్యం కలిగిస్తోంది. సోమవారం వెండి కేజీకి రూ.5 వేల మేర తగ్గింది. మరోవైపు బంగారం ధర కూడా భారీగా తగ్గింది. సోమవారంఉదయం 10:30 గంటల సమయంలో హైదారాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,61,680కు చేరుకుంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే దాదాపు రూ.1960 మేర తగ్గుదల నమోదు చేసింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,48,200 దగ్గర ఉంది. ముందటి రోజు ధరతో పోల్చుకుంటే రూ.1800 మేర తగ్గింది. మరోవైపు వెండి కూడా భారీ తగ్గుదల నమోదు చేసింది. బుధవారం కిలోకు రూ.5 వేల మేర తగ్గింది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.2.80 లక్షలుగా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.2.90 లక్షలుగా ఉంది. గమనిక: పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు తెలుసుకోవాలని సూచన.

# వెలుగులోకి సింథటిక్ డ్రగ్స్

### ఈగిల్ ఫోర్స్ దాడుల్లో వెలుగులోకి సంచలన విషయాలు

హైదాబాద్,మార్చి9 : తెలంగాణలో భారీ సింథటిక్ డ్రగ్స్ రాకెట్‌ను పోలీసులు వెలుగులోకి తెచ్చారు. షాద్‌నగర్‌లో రహస్యంగా మెఫెడ్రోన్ డ్రగ్ తయారీ చేస్తున్న గ్యాంగ్ కార్యకలాపాలను ఈగిల్ ఫోర్స్ దర్యాప్తులో గుర్తించారు. ఈ కేసులో సంచలన విషయాలు బయటపడటంతో పోలీసు శాఖ అప్రమత్తమైంది. దర్యాప్తులో భాగంగా ఎస్సార్ ఇన్నోవేషన్స్ అనే సంస్థ ద్వారా డ్రగ్స్ తయారీలో ఉపయోగించే నిషేధిత రసాయనాలను సరఫరా చేస్తున్నట్టు గుర్తించారు. ముఖ్యంగా మెఫెడ్రోన్ తయారీలో ఉపయోగించే 2 బ్రోమో-4 మెథైల్ ప్రోపియోఫీనోన్ అనే రసాయనంతో పాటు, క్లోఫెడ్రోన్ తయారీలో ఉపయోగించే 3 క్లోరో-1 ఫెనైల్-1 ప్రోపనోన్ అనే కెమికల్స్‌ను సరఫరా చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో ఎస్సార్ ఇన్నోవేషన్స్ డైరెక్టర్ షేక్ రఫీ కీలక పాత్ర పోషించినట్టు తెలిసింది. ఇండియా మార్ట్ ద్వారా రాజస్థాన్‌కు చెందిన నిందితులకు ఈ రసాయనాలను సరఫరా చేసినట్లు పోలీసులు గుర్తించారు. రాజస్థాన్‌కు చెందిన గ్యాంగ్ మూడు విడతల్లో దాదాపు 300 కిలోల రసాయనాలను కొనుగోలు చేసినట్లు సమాచారం. నిందితులు తప్పుడు కంపెనీ పేర్లతో కెమికల్స్ కొనుగోలు చేసి షాద్‌నగర్‌లో అ÷-దదె గదిని తీసుకుని అక్కడే డ్రగ్స్ తయారీ చేస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. తయారు చేసిన డ్రగ్స్‌ను తిరిగి రాజస్థాన్‌కు తరలించి విక్రయిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ గ్యాంగ్‌కు రాజస్థాన్‌కు చెందిన గిరీష్ థాపర్ అలియాస్ వీరేంద్ర స్వామి నాయకత్వం వహిస్తున్నాడు. నకిలీ పేర్లతో వ్యవహరిస్తూ డ్రగ్స్ తయారీకి అవసరమైన ముడి సరుకును సేకరించినట్లు పోలీసులు గుర్తించారు. గ్యాంగ్‌లో మనీష్ బిష్ణోయి, మనోజ్ మాథూర్, శిశుపాల్, సుమిత్, రాజు కీలక పాత్ర పోషించినట్టు తెలిసింది. ఈ కెమికల్స్ సరఫరాకు సంబంధించి లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. ఈగిల్ పోలీసుల సమాచారంతో రాజస్థాన్ పోలీసులు వీరేంద్ర స్వామి, మనీష్ బిష్ణోయిని అదుపులోకి తీసుకున్నారు. వారి విచారణలో షాద్‌నగర్‌లో నడుస్తున్న డ్రగ్ ల్యాబ్ విషయం బయటపడింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నార్కోటిక్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుల కేసు నమోదు చేశారు. పోలీసులు మరికొంతమంది నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.

# రైతుబంధు పథకం బంద్...రాహుల బంద్ స్టార్

## సిఎం రేవంత్‌పై కెటిఆర్ వ్యంగ్యాస్త్రాలు




రాజన్నసిరిసిల్ల,మార్చి9(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో రైతు బంధు పథకాన్ని బంద్ చేసి.. కొత్తగా రాహుల్ బంధు పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ తీసుకు వచ్చారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి ఏడాదికి రూ. వెయ్యి కోట్లు పంపడమే రాహుల్ బంధు పథకమని ఆయన అభివర్ణించారు. సంవత్సరానికి రూ.1000 కోట్లు కప్పం కట్టి తన పదవిని సీఎం రేవంత్ రెడ్డి కాపాడుకొంటున్నారని ఆరోపించారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో కేటీఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఆయన ఘనంగా సన్మానించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లు కూలగొట్టడమేనా అని ప్రశ్నించారు. మూడో పంటకు రైతు బంధు వేయాలన్నారు. కానీ నేటికి మూడో నెల వచ్చిన రైతు బంధు వేయడం లేదని రేవంత్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్థిక కష్టాలు ఉన్న మాట నిజమైతే రూ.లక్షన్నర కోట్లతో మూసి సుందరీకరణ ఎవరు చేయమన్నారంటూ రేవంత్ ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. రైతు బంధు మీద దృష్టి పెట్టు.. అంతేకానీ రాహుల్ బంధు మీద కాదంటూ సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ చురకలంటించారు. ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వికలాంగుల ఇళ్లను సైతం నిర్దాక్షిణ్యంగా కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సొంత ఇల్లు, ఆయన సోదరుడి ఇల్లు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని.. వాటిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుపై కేటీఆర్ వ్యంగ్య బాణాలు సంధించారు. వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి.. వెయ్యి రోజులు కావస్తున్నా అతీగతీ లేదని విమర్శించారు. ఆడబిడ్డల పెళ్లికి తులం బంగారం, రైతులకు పంట బోనస్, మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామన్న హామీలు ఏమయ్యాయని ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు.

# సిలిండర్ బుకింగ్‌లో కీలక మార్పులు

## రెండో సిలిండర్ బుకింగ్ గడువు 25 రోజులకు పెంపు

న్యూఢిల్లీ,మార్చి 9(ఆర్ఎన్ఎ): దేశీయ గ్యాస్ సిలిండర్ల బుకింగ్‌కు సంబంధించి నిబంధనల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ఒక సిలెండర్ డెలివరీ తర్వాత మరొక సిలిండర్ బుక్ చేయడడానికి కనీస గడువును 21 రోజుల నుంచి 25 రోజులకు కేంద్రం పెంచినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. సిలిండర్లు నిల్వచేసుకోవడం, బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించేందుకు కేంద్రం తాజా నిర్ణయం తీసుకున్నట్టు చెబుతున్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం వలన కలిగే ఇంధన సరఫరా అంతరాయాలను అధిగమించేందుకు కేంద్రం తాజా చర్యలు చేపట్టింది. చమురు గ్గి÷నైరీలకు ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచాలని, వాణిజ్య అవసరాల కంటే గృహ అవసరాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించింది.

÷గా, ఇంతకుముందు 55 రోజులకు సిలిండర్లు బుకింగ్ చేసుకునే వారు ఇప్పుడు 15 రోజుల్లోనే సిలెండర్లు బుక్ చేసుకుంటున్న సందర్భాలు చోటుచేసుకుంటున్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కేంద్రం సైతం ఎల్పీజీ భాగస్వాముల కోసం ప్రయత్నాలు చేస్తోందని, అల్జీరియా, ఆస్ట్రేలియా, కెనడా, నార్వే దేశాలు ఇండియాకు ఎల్పీజీ అమ్మేందుకు సంప్రదింపులు సాగిసున్నాయని ఆ వర్గాలు చెప్పాయి. క్రూడాయిల్ బ్యారెల్ ధర 130 డాలర్లు దాటనంత వరకూ పెట్రోల్, డీజిల్ ధరలు పెరగకపోవచ్చని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత్ వద్ద తగినన్ని ఇంధన నిల్వలు ఉన్నాయని పేర్కొన్నాయి. క్రూడ్ ఆయిల్ బ్యారల్ ధర 100 డాలర్లు దాటకపోవచ్చని అంచనా వేస్తున్నామని, దేశంలోని ఏ ఒక్క పెట్రోల్ బంక్‌లోనూ పెట్రోల్, డీజిల్ కొరత ఉండదని ఆ వర్గాలు చెప్పాయి. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయెల్ నిల్వలు కూడా తగినంత ఉన్నాయని, ఏటీఎఫ్ ఉత్పత్తి, ఎగుమతిదారుగా ఇండియా ఉన్నందున ఏటీఎఫ్ గురించి ఆందోళన అవసరం లేదని కూడా తెలిపాయి.

# దేవాదాయ భూములు ప్రైవేటు కంపెనీలకు ఇవ్వవద్దు, దళితులు ఆవేదన



**నార్పల మార్చి, 9(చట్టం) న్యూస్ :** గత 45 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న దేవదాయ భూముల విషయంలో న్యాయం చేయాలని కోరుతూ దళిత కుటుంబాలు జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించాయి. సోమవారం అనంతపురం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నార్పల మండల కేంద్రానికి చెందిన 33 దళిత కుటుంబాలు తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువచ్చాయి.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ... నార్పల మండల పరిధిలోని సర్వే నెంబర్ 29లో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి దేవదాయ భూమి సుమారు 41 ఎకరాలను తాము గత నాలుగు దశాబ్దాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. అయితే ప్రస్తుతం ఆ భూములను ప్రైవేట్ కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ చర్యల వల్ల తమ జీవనాధారం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో భూముల విషయంపై వెంటనే విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాధితులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. తాము ఎన్నో సంవత్సరాలుగా సాగు చేస్తున్న భూములను ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తే తమ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ప్రజాసమాఖ్య నాయకులు మద్దలచెరువు మల్లి మాట్లాడుతూ... దళిత కుటుంబాలు ఎన్నో సంవత్సరాలుగా సాగు చేస్తున్న భూములను అకస్మాత్తుగా ప్రైవేట్ కంపెనీలకు ఇవ్వడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ విషయంపై స్పందించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దళితుల జీవనాధారమైన ఈ భూములను కాపాడేందుకు అవసరమైతే పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో దళిత కుటుంబాలు చెందిన పలువురు సభ్యులు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు





# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మార్చి 09,( చట్టం బ్యూరో) :** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో వివిధ క్రీడలు, రక్షణ, పలు రంగాల్లో మహిళలు సాధించిన విజయాలను కీర్తిస్తూ చంద్రంపేటకు చెందిన వెల్ది రేఖ మూడు నెలల పాటు శ్రమించి రూపొందించిన నారీశక్తి చీరను కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం(టీడీఎఫ్) ఆద్వర్యంలో వనిత చేయూత.. మహిళా సాధికారత కింద ముస్తాబాద్ మండలానికి చెందిన మహిళలకు కుట్టు శిక్షణ అందించి.. వారికి సర్టిఫికెట్లు, కుట్టు మెషిన్లు కలెక్టర్ చేతుల మీదుగా అపెరల్ పార్క్ లో అందజేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కుట్టు శిక్షణ పొందిన మహిళలు నేర్చుకున్న మెళకువలు ఉపాధి పొందడంలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ గీత, చేనేత జౌళి శాఖ ఏడీ సంతోష్, టీడీఎఫ్ అధ్యక్షుడు మట్టా రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దస్త్రాల దోషులకు బెయిల్ నిరాకరణ

న్యూఢిల్లీ,మార్చి9 : అన్నమయ్య జిల్లా మదనపల్లెలో రెవెన్యూ దస్త్రాల దహనం కేసులో ఇద్దరు నిందితులకు సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో ఏ3గా ఉన్న మాధవరెడ్డి, ఏ4గా ఉన్న మునిరత్నానికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. దర్యాప్తు పురోగతికి తాము అడ్డురాలేమని జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌తో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. నిందితుల్లో ఒకరు మాజీ మంత్రి పెద్దిరెడ్డి మాజీ పీఏ కాగా, మరొకరు ప్రధాన అనుచరుడిగా ఉన్నారు.

# వ్యవసాయ రుణాలు కింద మొత్తం రూ.31,34,807

లోక్‌సభలో కేంద్రమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి 9(ఆర్ఎన్ఎ): దేశవ్యాప్తంగా రైతులకు వ్యవసాయ రుణాలు కింద మొత్తం రూ.31,34,807 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. సోమవారం లోక్‌సభలో డీఎంకే సభ్యుడు రాజు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. పంట రుణాలు కింద రూ.16,34,219 కోట్లు.. టర్మ్ లోన్స్ కింద రూ.15,00,588 కోట్లు ఉన్నట్లు తెలిపారు. అలాగే పలు రాష్ట్రాలరైతుల అప్పుల భారాన్ని ఈ సందర్భంగా గణాంకాలతో సహా వెల్లడించారు. ఈ జాబితాలో తమిళనాడు అగ్రస్థానంలో నిలవగా.. తెలుగు రాష్ట్రాలు ఏపీ రెండు, తెలంగాణ ఏడో స్థానాల్లో ఉన్నాయి.

### భారతీయులను రప్పించే ప్రక్రియ కొనసాగుతోంది: కేంద్రం

న్యూఢిల్లీ,మార్చి 9(ఆర్ఎన్ఎ): పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా అక్కడ చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి రప్పించే పక్రియ కొనసాగుతోందని పౌరవిమానయాన శాఖ వెల్లడించింది. పలు చోట్ల నుంచి 50 విమానాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. గత 2 రోజుల్లో 100 సర్వీసుల్లో ప్రయాణికులను తరలించినట్లు వెల్లడించింది. దుబాయ్, అబుదాబి, రస్ అల్ ఖైమా, ఫుజైరా, మస్కట్, జెడ్డాల నుంచి విమానాలు సురక్షితంగా నడిచాయని ఓ ప్రకటనలో పేర్కొంది. ఆయా విమానాశ్రయాల్లో పరిస్థితులు, సాధ్యాసాధ్యాలకు అనుగుణంగా విమానాలు నడుస్తున్నట్లు పేర్కొంది. టికెట్ ధరలు సహేతుకంగా ఉండేలా విమాన ఛార్జీలను కూడా నిశితంగా పరిశీలిస్తున్నట్లు పౌర విమానయాన శాఖ వెల్లడించింది.

# ప్రజాసేవలో ఎప్పుడూ పోలీసులే ముందు

- సాయం కోసం ప్రజలు పోలీసుల వైపే చూస్తారు
- ప్రజలకు మీరున్నారనే ధైర్యం ఇందుకు కారణం
- నేరాల తీరు మారి..సైబర్ క్రైమ్ పెరిగింది
- నేరాల తీరుకు అనుగుణంగా పనితీరు మార్చుకోవాలి
- పోలీస్ ఆఫీసర్స్ రీట్రీట్‌లో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మార్చి9 : ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ అధికారులు చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. మనం ఎక్కడున్నామోతెలిసుకోగలిగితే మనం ఎక్కడికి చేరుకోవాలో తెలుస్తుందన్నారు. తెలంగాణ పోలీస్ అకాడమీలో తెలంగాణ పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్-2026 కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్ రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ రిట్రీట్ కార్యక్రమం ద్వారా సమస్యలు, పరిష్కారాలపై విశ్లేషించుకున్నట్లు సిఎం తెలిపారు. ఛాలెంజ్ లు రెండు రకాలు.. ఒకటి టెక్నికల్ ఛాలెంజ్, రెండోది అడాప్టివ్ఛాలెంజ్ అన్నారు. రిసోర్సెస్, సమయాన్ని కేటాయిస్తే టెక్నికల్ ఛాలెంజ్ ను అధిగమించవచ్చన్నారు. కానీ అడాప్టివ్ఛాలెంజ్ విషయంలో ఎదురైన సమస్య లోతును అర్థంచేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే శాంతిభద్రతలు అదుపులో ఉండాలన్నారు. రాష్ట్రంలో పాలసీ పెరాలసిస్ ఉండకూడదనే తెలంగాణ రైజింగ్ 2047 పాలసీ డాక్యుమెంట్ ను ఆవిష్కరించుకున్నామని తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించడానికి ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న 2100కి.మీ ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్ గా పరిగణించుకుంటున్నాం అని అన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళు తున్నామని అన్నారు. దేశంలో ఢిల్లీ అత్యంత కాలుష్య నగరంగా మారింది. ట్రాఫిక్ సమస్యలతో బెంగుళూరు నగరంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముంబై, చెన్నై నగరాలు వరదలతో సతమతమవుతున్నాయి. అలాంటి మెట్రోపాలిటన్ నగరాల నుంచి మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏ సమస్య వచ్చినా ప్రజలు మొట్టమొదట సహాయం కోసం ఎదురు చూసేది పోలీసుల కోసమేనని అన్నారు. ఒకప్పుడు తీవ్రవాదం ఒక సమస్యగా ఉండేది.. ఇందుకోసం ఆక్టోపస్, గ్రేహౌండ్స్ లాంటి వ్యవస్థలు తీసుకొచ్చారు. అవినీతిని నిరోధించేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. ఫిజికల్ క్రైమ్ నిరోధించేందుకు ఇప్పటి వరకు వ్యవస్థలను ఏర్పాటు చేసుకున్నాం. కానీ ఇప్పుడు నేర స్వరూపమే మారిపోయింది. సైబర్ క్రైమ్ పెరిగిపోతున్న ఈ రోజుల్లో మన సిస్టం ను అప్ గ్రేడ్ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతిక నైపుణ్యం ఉన్న అధికారులను నియమించుకోవాల్సిన అవసరం ఉంది. ఉన్న సిబ్బంది, అధికారులను అప్ గ్రేడ్ చేసుకోకపోతే నేరాలను నిరోదించలేమని గుర్తు చేశారు.రిట్రీట్ కార్యక్రమం ద్వారా మీ సమస్యలను గుర్తించి విశ్లేషించుకున్నారు. సమస్య ఏమిటో గుర్తిస్తే 50 శాతం సమస్య పరిష్కారం అయినట్లే. సైబర్ క్రైమ్, నార్కోటిక్స్, రిక్రూట్ మెంట్, ఇతర అంశాలకు సంబంధించి వివిధ సమస్యల పరిష్కారానికి మీరు కొన్ని ప్రతిపాదనలు అందించారు. సమస్యల పరిష్కారానికి మీరు అందించిన ప్రతిపాదనలపై విశ్లేషించాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక అధికారుల కమిటీ ఏర్పాటు చేస్తాం.. మీ ప్రతిపాదనలపై కమిటీలో విశ్లేషించి చట్టం రూపంలో మా ముందుకు తీసుకురండి. సాధ్యాసాధ్యాలను పరిశీలించి ప్రభుత్వం దానిపై నిర్ణయం తీసుకుంటుంది. పోలీస్ శాఖలో సిబ్బంది రేషనలైజేషన్ చేసుకుని జనాభా ప్రాతిపదికన పోలిసింగ్ ఉండేలా ప్రణాళికలు రూపొందించాలి. పోలీస్ శాఖలోని వివిధ విభాగాల మధ్య సమన్వయ లోపం లేకుండా చూసుకోవాలి. పోలీస్ శాఖలో ఉద్యోగులు ఆటో మోడ్ కు వెళితే సమాజానికి అత్యంత ప్రమాదకరం. ఇతర శాఖల్లా పోలీస్ శాఖలో ఆటో మోడ్.. ఆటో ప్రమోషన్ ఉండదు. పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ అవ్వాల్సిందేనని అన్నారు.అవసరమైన నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంది. మీ పనితీరు ఆధారంగానే పోస్టింగులు ఉంటాయి. ప్రతీ ఏటా డిసెంబరులో రిట్రీట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసునేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.

# నందగిరి రైతుల హర్షం వ్యక్తం చేశారు.

**పెగడపల్లి, మార్చ్ 09 ( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిధిలోని నందగిరిలో గ్రామంలో గ్రామ సర్పంచ్ ధనియాల రజిత-సురేష్ మాట్లాడుతూ.గత 15 రోజుల క్రితం నందగిరిలో పొలాలు నీరు లేక ఎండిపోతున్నాయని వరద కాలువ నుండి నీటిని పెంచి చెరువులోకి సాగునీరు ఇప్పించాలని ధర్మపురి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు కలిసి రైతులు కోరగా స్పందించిన మంత్రివర్యులు అధికారులతో మాట్లాడి మోకా మీదికి అధికారులను పంపించి 300 ఎకరాలకు ఇబ్బంది పడుతున్న రైతుల పొలాలకు నీరు సరిపడాల ఇవ్వాలని సూచించగా అధికారులు వెంటనే వరదలువ నుండి చెరువులోకి నీరు వచ్చే విధంగా లింక్డ్2 ద్వారా నీటిని ఎక్కువ చేసి పంపించడం జరిగిందని అందువలన నందగిరిలోని పెద్ద చెరువు అయితుపల్లి లోని చెరువు నిండి లింగాపూర్ వరకు నీరు పారు తుందని పంటలు పూర్తిగా పండేందుకు చెరువులు నింపించిన మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ గారికి ధన్యవాదాలు తెలుపుతున్నామని రైతులు హర్ష వ్యక్తం చేశారు

అదేవిధంగా నీటిని పరిశీలించడానికి వచ్చిన జగిత్యాల జిల్లా అధ్యక్షులు నందయ్య గారికి స్థానిక సర్పంచ్ రైతులతో ఘనస్వాగతం పలికించి నీటి తల్లికి పూజలు చేయించడం జరిగింది . అలాగే సమస్య వివరించగా సహకరించి పొలాలకు సరిపడా నీరు ఇప్పించిన మంత్రివర్యులకు నందగిరి ఐతుపల్లి రైతులు ధన్యవాదాలు తెలుపడం జరిగింది . ఈ కార్యక్రమంలో పెగడపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ స్థానిక సర్పంచ్ ధనియాల రజిత సురేష్



నాయకులు ఓరుగల శ్రీనివాస్ సత్యనారాయణ రెడ్డి సుంకరి రవి ఉపసర్పంచ్ శేఖర్ డైరెక్టర్ తౌటు లావణ్య గంగాధర్ , చెవుల శేఖర్ గర్వాంద రమేష్ గౌడ్ చాట్ల విజయభాస్కర్ చెట్ల కిషన్ కడారి తిరుపతి ఐలేని వంశీధర్ రావు పలువురు నాయకులు పాల్గొన్నారు

## మూడో విడత కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 09 (చట్టం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో సోమవారం మూడో విడత కాటమయ్య రక్షణ కిట్లను సిరోల్, మరిపెడ, డోర్నకల్, దంతాలపల్లి మండలాల గీత కార్మికులుకు పంపిణీచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా వేనుకబడిన తరగతుల అధికారి బి. శ్రీనివాస రావు,ఏ.ఈ.ఓ బాసు,జూనియర్ అసిస్టెంట్ వి. శివకుమార్, మరియు అధికారులు మరియు కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యమ గాని వెంకన్న, సీరోల్ మండల కార్యదర్శి రెడ్డి మల్ల శ్రీనివాస్, డోర్నకల్ మండల అధ్యక్ష కార్యదర్శులు మేకపోతుల అంజయ్య, గాదె నాగేశ్వరరావు,మరిపెడ మండల కార్యదర్శి మొగుళ్ల యాకన్న, దంతాలపల్లి మండల కార్యదర్శి గుండ్ల యాకయ్య, జిల్లా నాయకులు గుండ గాని లింగన్న, కొత్త అంత్తయ్య,వివిధ మండలాల నాయకుల గీత కార్మికులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**పెగడపల్లి మార్చ్ 09( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో 12 మంది లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ ప్రతిపాదనలతో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ద్వారా మంజూరైన 12 లక్షల విలువగల చెక్ లను తహసిల్దార్ ఆనంద్ కుమార్, తో కలిసి పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఒరుగల అరుణ శ్రీనివాస్, వెంగలాయిపేట్ సర్పంచ్ మోకానపల్లి గోపాల్ ఏడుమట్లపల్లి సర్పంచ్ మేక శ్రీవాణి సుధాకర్ రెడ్డి ఉప సర్పంచ్లు శ్యాం సుందర్ రెడ్డి విష్ణు కుంచె రాజేందర్ లబ్ధిదారులు పాల్గొన్నారు.




## నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం.





**పెగడపల్లి, మార్చ్ 09 ( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిధిలోని నామాపూర్ గ్రామ పంచాయతీలో నూతనంగా ఎన్నికైన వార్డుసభ్యులు బొజ్జ.లత, గుమ్మడి.స్వప్న,పోతుగంటి.అర్చన,ఆడెపు.శ్రీనివాస్,నాగుల.రజిత, జాగిరి.సంతోష్ సభ్యులు గ్రామ సర్పంచ్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది.అనంతరం ప్రమాణ స్వీకారం చేసిన వార్డుసభ్యులు తమ యొక్క బాధ్యతలను విధిగా నిర్వర్తిస్తామని తెలపడం జరిగింది.ఈ సందర్భంగా వార్డుసభ్యులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిర్ర.రజిత - రమణాకర్,ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి,పాలకవర్గం,సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు,ూచీవీ ,ఆశా కార్యకర్తలు,జూ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సమగ్రశిక్ష ఉద్యోగుల నిరసనలు

**కొడిమ్యాల, మార్చి 9(చట్టం) :** జగిత్యాల జిల్లాలోని సమగ్రశిక్ష ఉద్యోగులు వారి సమస్యల పరిష్కారంకై సోమవారం నిరసనలు వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్)ఆధ్వర్యంలో చేపట్టే 3 దశల పోరాటంలో భాగంగా వారు విధులు నిర్వర్తించే పాఠశాలలు, కార్యాలయాల్లో బోజన విరామ సమయంలో నల్ల రిబ్బన్ లతో నిరసన తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు పే స్కేల్, ఉద్యోగ భద్రత, అదే విధంగా గత సంవత్సరపు 29 రోజుల సమ్మె కాలపు గౌరవ వేతనాన్ని వెంటనే చెల్లించాలని అన్నారు. గతంలో పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి మీ సమస్యలను చాయ్ తాగే లోపల పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని, సమ్మె సమయంలో చేసిన డిమాండ్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పరిష్కరిస్తానని ఇచ్చిన హామీ ఇంత వరకు నేరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు.





## తెలంగాణలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు గౌరవ వేతనం ఇవ్వాలి...



**హైదరాబాద్ 09 మార్చ్ (చట్టం) :** తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు గౌరవ వేతనం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగింది. సమావేశంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అందే బీరన్న, రాష్ట్ర అధ్యక్షులు మరియు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కార్యక్రమాల్లో వార్డు సభ్యుల పాత్ర చాలా కీలకమని, అయినప్పటికీ వారు ఎలాంటి వేతనాలు లేకుండా సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజల సంక్షేమం కోసం ఎప్పటికప్పుడు ప్రజలతో కలిసి పనిచేస్తున్న వార్డు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి వార్డు సభ్యులకు వేతనాలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.

భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా వార్డు సభ్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో జిల్లా కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు నాయకులు వెల్లడించారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి రెడ్యా నాయక్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 09,(చట్టం న్యూస్) :** చిన్నగూడూరు మండల కేంద్రంలోని హరిజనవాడలో పులి వీరయ్య మరణించడంతో విషయం తెలుసుకున్న మాజీ మంత్రి డి ఎయస్ రెడ్యా నాయక్ వారి స్వగృహానికి చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట ఉగ్గంపల్లి గ్రామ సర్పంచ్ ఎండి ఆయూబ్ పాష, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కర్రె ధారాసింగ్, నాయకులు గాడి పెల్లి శ్రీనివాస్, మన్నె చెన్నయ్య,వార్డ్ మెంబర్ గంగాధర్ అనిల్, సుమన్, గంగారబోయిన యాదగిరి, చాట్ల ముత్తయ్య, కందె విజేందర్, తొట్ట మల్లయ్య, యాకన్న, చింటూ తదితరులు ఉన్నారు.

## పెద్ద చెరువు నుండి రాళ్లచెరువుకు మధ్యలో ఉన్న కాలువ ప్రక్షాళన.



**పెగడపల్లి, మార్చ్ 09 ( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం అయితుపల్లి గ్రామంలో గ్రామ అభివృద్ధిలో భాగంగా గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో పెద్ద చెరువు నీళ్లు రాళ్లచెరువుకు పోవడానికి మధ్యలో ఉన్న కాలువలో ఉన్న పిచ్చు మొక్కలను మరియు మట్టి ని పక్షాన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల అంజమ్మ -మల్లయ్య, ఉపసర్పంచ్ గోలి సంజీవరెడ్డి, వార్డ్ నెంబర్లు జితేందర్ గౌడ్,ఎండి హసీనా- రజాక్, పల్మారు రమా -,గంగాధర్ గౌడ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

### రోడ్లను శుభ్రం చేస్తున్న పురపాలక చైర్ పర్సన్ తడక వెంకటేశ్వర్లు




**భూదాన్ పోచంపల్లి ; మార్చ్ 09 (చట్టం ప్రతినిధి) :** పట్టణాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పురపాలిక చైర్పర్సన్ తడక వెంకటేశ్వర్లు అన్నారు . పట్టణ కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 90 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా 13 వ వార్డులో వీధులను శుభ్రం చేశారు . పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు . మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు కృషి చేస్తానన్నారు . వినోబా మందిరం నుండి పద్మా నగర్ కాలనీ వరకు అవగాహన ర్యాలీని నిర్వహించారు . కార్యక్రమంలో పురపాలిక కమిషనర్ అంజన్ రెడ్డి , వైస్ చైర్మన్ కొయ్యడ రజని , కౌన్సిలర్లు , పురపాలిక సిబ్బంది పాల్గొన్నారు .



చట్టం సాహితీ లోకం 95814 19999

## హిస్టరి రిపీట్ “ 2026 “ హే దిల్ మాంగే మోర్ “



పంజా విదిల్చిన సంజు శాంసన్
అదిరే ఆటతో షేక్ చేసిన అభిషేక్ సింగ్
మెరుపులు మెరుపించిన ఇషాన్ కిషన్
ఆల్ రౌండ్ ప్రతిభ సాటిలేని హార్థిక్ ప్యాండన్

శివతాండవం చేసిన దూబె బ్యాటింగ్
వీర తిలకం దిద్దిన తిలక్
లెగ్ బ్రేక్ తో బ్రేక్ తో ఇచ్చిన అక్షర్ పటేల్
గుగ్లీలతో బంతిని గిర్రున తిప్పే వరుణ్

కొత్త బంతితో ప్రత్యర్థికి చుక్కలు చూపే అర్షదీప్
బుమ్ బుమ్ బుమ్రా మార్కు యార్కర్స్
వెన్నుదన్నుగా నిలబడే సూర్య కుమార్ యాదవ్
ఎత్తులు జిత్తులు వేసే కోచ్ గౌతమ్ గంభీర్

రిమ్ రిమ్ రింకూ సింగ్
చైనా బౌలర్ కులదీప్ యాదవ్
హైదరాబాద్ బాద్ షా సురాజ్
ఆఫ్ బ్రేక్ వేసే వాషింగ్టన్ సుందర్

వేదిక ఏదైనా పిచ్ ఏదైనా
ప్రత్యర్థి ఎవరైనా బౌలర్ ఎవరైనా
పరుగుల వరద పారాల్సిందే
విజయం సాదించాల్సిందే..
న్యూజిలాండ్ ఇండియా ఫైనల్ మ్యాచ్
పరుగుల వరద పారించిన బ్యాట్ మెన్స్
వికెట్ల వేట కొనసాగించిన బౌలర్స్


జయహో..భారత్ జయహో.యువభారత్ జయహో..

మిష్టర్ కూల్ యం.యస్.ధోనీ సారథ్యం లో ఏక్ బార్
హిట్ మ్యాన్ రోహిత్ శర్మ ఆధ్వర్యంలో ధోబార్
ఉల్లాసాల కెప్టెన్ సూర్య నాయకత్వం లో తీన్మార్
హిస్టరీ రిపీట్ , హిస్టరీ డిపీట్
“ 2026 హే దిల్ మాంగే మోర్ “

రచన:- వేనాప
వేంకట నారాయణ పరిమి
జి.ప.ఉ.పా.గుడిబండ
కోదాడ 98484 32533.

చట్టం సాహితీ లోకం 95814 19999

## పెట్టుబడులు




బడికి గుడికి పెట్టుబడులు
శుభకార్యం పెళ్లి పెటాకులు
పెట్టుబడులకు నూతనంగా
ఒప్పందాలు అభివృద్ధి
మంత్రాల తాంబూలాలతో
మార్పిడి ఒక ఒరవడి
ప్రభుత్వాలు ఒప్పందాలు అభివృద్ధి కి పెట్టుబడులకు
అనుకూలం
ఒప్పందాలతో సరి కాదు వాటి ఉద్దేశ్యం వాటి నిర్మాణం నెరవేరాలని ఆశిద్దాం రంగం ఏదైనా ఒప్పందాలు తూచా తప్పకుండా నిర్ణయించాలి
తూ తూ మంత్రంగా ఒప్పందాల్లో పస ఉండదు
అభివృద్ధి యంత్రాంగం ఉరకలు తీస్తే ప్రజల మన్ననలు ఆశీర్వాదాలు
అందుతాయి
ఒప్పందాలు జీవితం లో
అయినా ప్రజా సేవలో అయినా పారదర్శకం గా ఉండాలి
పెట్టుబడులు ప్రజల ఉన్నతి కోసం తోడ్పాటు
కు పునాదులు పడాలి
ఏం ఓ యు ఒప్పందం పెట్టుబడులు గడి బిడి కాకుండా కొంత లో కొంతయినా ఒప్పంద స్థాపన లు జరగాలి ...

డి చాంద్ బాషా రచయిత

చట్టం సాహితీ లోకం 95814 19999

## హలం నేలకొరిగింది. కలం కన్నీరు కార్చింది



సిరులు పొంగిన జీవధాత్రిపై కన్నీటి సెలయేళ్ళు ప్రవహిస్తున్నాయి.
కష్టాల సుడిగుండాలు కదం తొక్కుతున్నాయి.
మట్టిని నమ్మిన క్షేత్రజీవి మట్టిగొట్టుకు పోతున్నాడు.
అవినీతిని మరిగినోళ్ళు ఆకాశ వీధుల్లో విహరిస్తున్నారు.
అన్నదాతకు మింగమెతుకు కరువైతే..
పురుగు మందు పెరుగన్నమై ప్రాణం తీస్తుంటే..
జై కిసాన్ అంటూ ఓట్ల రాజకీయం నినదిస్తున్నది.
కర్షకుని ఆవేదనలే అక్షరాలై...
వాస్తవాలే వెతలై, కన్నీళ్ల కథలే
కవుల కలాలకు సిరా చుక్కలై..
కవుల భావాలకు ఇతివృత్తాలై..
కర్షకుని కష్టాలే
చెరగని శిలాక్షరాలై...కన్నీటి కావ్యాలైతే...
ఇదే మన వారసత్వ సంపద అంటూ గర్విద్దామా?
వర్తమానం వెక్కిరిస్తే, కర్షకుని హలం నేలకొరిగింది!!
కాడెద్దులు వలవలా కన్నీరు కార్చాయి.
క్షేత్రజీవుని కంట కన్నీరు సెలయేరై ప్రవహిస్తే..
సెలయేరులో దావాగ్ని జ్వలించింది.
కర్షకుని కన్నీటి వేదన నుంచి నూతన వేదం జనించింది!! వేదభూమిలో జనించిన అన్నదాతను నడుస్తున్న చరిత్ర హేళన చేసింది!
హలం నేలకొరిగింది.
కలం కన్నీరు కార్చింది.

- సుంకవల్లి సత్తిరాజు.

---------

చట్టం సాహితీ లోకం 95814 19999

## దేవుడా ఇదెక్కడి న్యాయం



దేవుడా ఇది నీకు న్యాయమా?
అందరు నీవు సృష్టించిన నీ బిడ్డలే కదా!
ఒకరిని ఎంతో ధనికునిగా పుట్టిస్తావు
మరొకరిని పక్కా గరీబు గా పుట్టిస్తావు

ఇలా అడిగితే పెద్దలంటారు
ఎవరు జేసిన పూర్వజన్మ కర్మ
వారు అనుభవించక తప్పదని
పుణ్య పాపాల లెక్క తప్పదని

గత జన్మలో చేసిన పుణ్యఫలం
ఈ జన్మలో ఉపయోగిస్తుందట
ఈ జన్మలో చేసిన పాప ఫలం
మరు జన్మలో పనిచేస్తుందట

ఇదేమి లెక్క ఓ భగవంతుడా
ఈ చిక్కు లెక్కలు నీకే ఎరుక
మనిషి పోయినా తరువాతను
ఆత్మయే శాశ్వతమని అంటావా?

ఈ శరీరానికి చావు ఉంటుంది
కానీ ఆత్మకు మరణం లేదంట
ఆత్మకే పాప పుణ్యాల ఫలము
అంటుకొని ఉంటుందన్నది నిజం

నీవు చేస్తుంటావు విచిత్రాలు
గారడి వాని వలె నీవు కూడ
ఆడించేవు బొమ్మలాటను నీవు
ఆడే బొమ్మలము మేమే కదా

అక్కి నర్సింలు గౌడ్
విశ్రాంత ఉపాధ్యాయుడు
మల్లాపూర్ రంగారెడ్డి జిల్లా
కవి గాయకుడు

చట్టం సాహితీ లోకం 95814 19999

## మాటలు ఆకలి తీరుస్తాయా..!



తియ్యగా పలుకు మాటలు
సందర్భోచితమైన వాక్యాలు
కాలే కడుపు నింపుతాయా
ఆకలి బాధలు ఆపుతాయా.!
మోసపూరిత పన్నాగంలో
అసంబద్ధ పనులలో
అవసరం లేని ఖర్చులలో
అవహేళన బృందంలో
కష్టనష్టాలు చవిచూస్తూ
ఎత్తుపల్లాలు అధిగమిస్తూ
అన్నీ గమనిస్తూ
ఆలోచన చేస్తూ
కాలాన్ని నమ్ముతూ
లక్ష్యాన్ని తలుస్తూ
ఆకలి తట్టుకొంటూ
మాటలు భరిస్తూ
నిశబ్దంగా సాగుతున్నావా
నిర్ణయాన్ని ఆపుతున్నావా.!
చూస్తూ చూస్తూ
వింటూ వింటూ
ఒక్కసారి పేలే అగ్నిపర్వతం
దూసుకువచ్చే సునామీ ప్రవాహం
చాలా ఉపద్రవమే
ఊహిస్తే వినాశనమే.!

డా.యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక కార్యదర్శి
ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం.

చట్టం సాహితీ లోకం 95814 19999

## నిజం గెలిచిన రోజు



బొడ్లో గోచి దోపుకుని,
మెడలో రుద్రాక్ష మాలలు వేసుకుని,శరీరం నిండా విబూతి పూసుకున్నంత మాత్రాన బ్రాహ్మణుడు అవడు మనిషి..

వేదం తెలియాలి,
మంత్రం మర్మం అర్థం కావాలి,
పూజ అనర్ఘళంగా చదవాలి ,పూజా విధానం తెల్సిన ఘంటా పాఠియై ఉండాలి భక్తి గుండెలో ఉండాలి.

తెల్లని ఖద్దరు చొక్కా వేసుకుని టింగురంగలా మాటలు పేల్చినంత మాత్రాననాయకుడు అవడు ఎవరూ...

ప్రజల కన్నీరు తుడిచే
చేతి ఉన్నవాడేనిజమైన నాయకుడు.

ఈ రోజుల్లో కూలీ వాడూ
చక్కని బట్టలు వేసుకుని
దొరబాబులా తిరుగుతాడు...
కానీ అతని కళ్లలో కనిపించే
చెమట చుక్కలే జీవిత సత్యం చెబుతాయి.

పుస్తకం చేతిలో పట్టుకున్నంత మాత్రాన పండితుడు కాదు,పీఠం మీద కూర్చున్నంత మాత్రాన పూజారి కాదు.

బట్టలు వేసుకుంటే గౌరవం రాదు,మాటలు చెబితే మహాత్ముడు కాదు,పదవి దక్కితే నాయకుడు కాదు.

గుణం లేని గౌరవం
నకిలీ నాణెం లాంటిది...

సేవ లేని నాయకత్వం
ఖాళీ డప్పు లాంటిది.

మనిషిని గొప్పగా నిలబెట్టేది
బట్ట కాదు...
పదవి కాదు...
ధనం కాదు...


నిజాయితీ... ధర్మం... సేవాభావమే
మనిషి ధరించే
అసలైన కిరీటం.

ఒక రోజు సమాజం రూపం కాదు గుణం చూసి గౌరవిస్తే
అప్పుడే నిజం గెలిచిన రోజు అవుతుంది.

మిత్రాజి
(గుండవరం ప్రభాకర్ రావు పంతులు )
అత్వెల్లి గ్రామం, మేడ్చల్ జిల్లా

చట్టం సాహితీ లోకం 95814 19999

## అమ్మా అనే అమృత పిలుపును అమ్మో!అనిపించకు!



భారత పవిత్ర వేద భూమిలో స్త్రీలకు ఎల్లెడలా గౌరవ మర్యాద సంప్రదాయ పవిత్రభావనయే

సృష్టికి ఆదిదంపతులు పార్వతీ పరమేశ్వరుల అర్థనారీశ్వర తత్వమే, స్త్రీ పురుషుల సమాన సమైక్య సమీకృత సమగ్ర రూప భావ వైశిష్ట్య, విశేష సంభోగం!

యత్ర నార్యంతి పూజ్యంతే రమంతి తత్ర దేవతా!
అన్నది ఆర్యోక్తి!

భారతదేశంలో మహిళా దినోత్సవం సంవత్సరానికి ఒకరోజు జరుపుకోవడంకాదు, ప్రతిరోజు మహిళలను గౌరవి స్తూనే,మహిళ దినోత్సవమే!
అమ్మగా, చెల్లిగా, భార్యగా, కుమార్తెగా, ఒకే ఇంట్లో ఉన్న ఎవరి స్థానము వారిదే! ఎవరి పవిత్రత వారిదే! అన్నదే హర్ష భారతీయ ఘన సనాతనధర్మ సంప్రదాయ శుభ సిద్ధాంతం!
లక్ష్మీనారాయణలు, సీతా రాములు,పార్వతీ పరమేశ్వ రులు,రాధాకృష్ణులు, ల దంప తుల పేర్లు చూస్తే ముందుగా స్త్రీ,తరువాతే పురుషుడు!ఇది భారతీయ సంప్రదాయం!

అర్ధాంగిగా శరీరంలో సగం! ఆలోచనలో, అధికారంలో, విధినిర్వహణలో, బరువు బాధ్యతలలో,సుఖ సంతో షాలలో, కష్టసుఖాల్లో, కలిమి లేములలో, పుట్టింటిమెట్టింటి వారినిచూడడంలో సమన్యాయం పాటిస్తూ, సమ సమానం గా పాలుపంచుకోవడమే!

అర్థాంగి అంటూ అహంతో అణచి వేయక, అమ్మే దైవం మంటునే ఆడపిల్లని పురిట్లో నే చిదిమి వేయక,లవ్ జీహాద్
పేర చిత్ర హింసలు పెట్టక, అనురాగ నటిస్తూ అనుమా నంతో, చంపేయక, మానబం గంలు లేని, సమ సమాజ నిర్మాణం చేసి, సంప్రదాయం వదిలేసి, సర్దుకోవడం మానేసి సంసారాలు పిల్లల్ని వదిలేసి విడాకులకు పరిగెట్టక ఒకే భార్య, ఒకే భర్త వీరితోనే ఏకైక కుటుంబం అనే నినాదంతో
సంసారం అనే కుటుంబ జీవి తం రెండు యెద్దుల బండి, రైలు పట్టాలు లాంటివి! ఏ ఒక్కటి కుంటుపడినసంసారం బండి నడవదని విషయాన్ని గ్రహించి,ఆదర్శంగా,ఆవ్యయంగా,ఆశయంసాధనతోనంసారాన్ని సాగించి,జీవుడు దేవుడు లో,జీవితంచరితార్థంతో,పరమార్థతను పొందాలన్నదే,జీవి త పాణిగ్రహణ పురుషార్థాల ను సాధించాలి!అప్పుడే మహిళా దినోత్సవానికి అర్థ ము,పరమార్థము, పరమ పథం! అర్థ నారీశ్వర తత్వం!
ఓంస్త్రీమాతృశక్తియేనమః

డాక్టర్ ప్రాత రాజశేఖర్, ప్రభుత్వ విశ్రాంత గురుకుల ఉపాధ్యాయులు,చోడవరం.

చట్టం సాహితీ లోకం 95814 19999

## కలం పొలిమేర :




క్షణం విశ్రమిస్తే ఒక శతాబ్దం వెనుకబడతాం...
కలం కదిలే కల కాదు
“రగిలే జ్వాల”...
జీవితం కదిలే కల కాదు రాణించే జ్వాలా...
మీ కలము విదిలించండి..
మీ రక్తాన్ని సిరగా పోయండి వెనువెంటనే మీ కలలా కత్తులు దుయ్యండి..
మీ కలాల కత్తుల్లోకి
మీ పౌరుషాన్ని శక్తిగా పంపండి...
నేనే మీకు శక్తినై రక్తనై...
మీకు విముక్తి ప్రసాదిస్తా...
మీరు ఊరకనే నిల్చోండి...
మీ కలలా కరతాల ధ్వనులు చేయండి చాలు...
మీ కవితల రాతకాగితాలను కుప్పగా పోయండి చాలు...
కొన్నిసార్లు యుద్ధభూమిలో
సొంత త్యాగాలు అవసరం...
యుద్ధము నాదే...
యుద్ధ భూమి మనదే...
ఇది “ఆఖరిపోరు “
విశ్రాంతి లేదు..
ఒక క్షణం విశ్రమిస్తే ఒక శతాబ్దం వెనకబడి పోతాం..
కవిత్వం ముగిసిపోతుంది..
అందుకే...
మీ కలాలతో రాయండి...
మీ కలాలతో రాపించండి...
మీ కలాలతో రాణించండి..
మీ కలాలతో వ్యాపించండి..
మీరు కలలు కనండి...
మీ కలాల సహకారం కోసం...
కవితల వెదురు వనాలై వ్యాపించండి...
మీ కలాలతో కవ్వించండి...
కనువిప్పు కోసం మార్పు చెందండి..
మీ కలములను గట్టిగా పట్టుకోండి...
ఈ ప్రపంచ శ్రేయస్సుకై
మీ నడుం బిగించండి...
మీ కలాలను విదిలించండి.
జై హింద్.....

డాక్టర్. కందుల సుధాకర్ సేవారత్న
ఖమ్మం జిల్లా. 9390708322.

చట్టం సాహితీ లోకం 95814 19999

## కన్నీటి కడలిలో (వెన్నెల జల్లులు)



కన్నీటి కడలి గాదే మానవ జీవనము,

మరపు రాదుగా బాల్యమున పొందిన ఖేదనము,

చదువుల బడిలో మనము పడిన వేదనలు,

సరియైన పోషణము లేక పొందిన రోదనలు,

ధ్యానమే చూపును కన్నీటి కడలిలో మార్గము!!

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి, చెన్నై




## చట్టం చిత్రం

# ఉస్తాద్‌కు ఊఎస్‌లో భారీ బుకింగ్స్

### గంటల్లోనే 50 వేల డాలర్లకు పైగా కలెక్షన్లు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కిస్తున్న మాస్ చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం ఇప్పటికే భారీ అంచనాలు సృష్టించింది. ఈ సినిమాలో హీరోయిన్లుగా శ్రీలీల, రాశీ ఖన్నా నటిస్తున్నారు. విడుదలకు ముందే ఈ సినిమా పలు రికార్డులను సృష్టించేలా దూసుకెళ్తోంది. ఇటీవల ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా ఈ సినిమాకు మంచి డిమాండ్ ఏర్పడింది. ముఖ్యంగా అమెరికాలోని నార్త్ అమెరికా ప్రాంతంలో 'ఉస్తాద్ భగత్ సింగ్'కు మంచి స్పందన లభిస్తోంది. ఇప్పటికే అక్కడ ప్రీమియర్ షోల బుకింగ్స్ ప్రారంభం కాగా, కొన్ని గంటల్లోనే ఈ సినిమా 50 వేల డాలర్లకు పైగా గ్రాస్ వసూలు చేయడం విశేషం. ఇది కేవలం ప్రారంభం మాత్రమే అని సినీ వర్గాలు భావిస్తున్నాయి. పవన్ కళ్యాణ్‌కు విదేశాల్లో ఉన్న భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ దృష్ట్యా, రాబోయే రోజుల్లో బుకింగ్స్ మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా సినిమా కంటెంట్ బలంగా ఉంటే, నార్త్ అమెరికా మార్కెట్‌లో భారీ వసూళ్లు సాధించే అవకాశముందని అంచనా వేస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకులు దేవి శ్రీ ప్రసాద్, థమన్ సంగీతం అందిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ? హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమా పై అభిమానుల్లో ఇప్పటికే భారీ క్రేజ్ నెలకొంది. మాస్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. విడుదలకు ముందే ఓవర్సీస్‌లో మంచి బిజినెస్ సాధించడంతో, బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఓజీ చిత్రం తర్వాత పవన్ కళ్యాణ్ నుండి వస్తున్న ఈ సినిమా ప్రభంజనాలు సృష్టించడం ఖాయం అని అంటున్నారు.

# చిన్న పిల్లలపై అత్యాచారాలు అరికట్టాల్సిందే

### సరస్వతి సినిమా ప్రమోషన్స్‌లో వరలక్ష్మీ శరత్ కుమార్

తెలుగు, తమిళ సినీ పరిశ్రమల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా మంచి గుర్తింపు పొందిన వరలక్ష్మీ శరత్ కుమార్ తాజాగా చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ఆమె ప్రధాన పాత్రలో నటిస్తూ దర్శకత్వం వహించిన సరస్వతి సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో చిన్నారులపై జరిగే అత్యాచారాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నపిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులు సమాజానికి పెద్ద ప్రమాదంగా మారుతున్నాయని ఆమె అన్నారు. అలాంటి నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 'చిన్న పిల్లలను హరాస్ చేసే వాళ్లను, అత్యాచారం చేసే వాళ్లను అసలు వదిలిపెట్టకూడదు. వాళ్లకు సాధారణంగా మరణశిక్ష ఇవ్వడం సరిపోదు. అలాంటి వాళ్లకు మరింత కఠినమైన శిక్షలు ఉండాలి, కట్ చేసి పడేయాలి' అని వరలక్ష్మి పేర్కొన్నారు.

నేను ఎప్పుడైనా ముఖ్యమంత్రి అయితే రేప్ లాంటి నేరాలకు పాల్పడే అబ్బాయిలకు కఠినమైన శిక్ష విధించేలా ప్రత్యేక చట్టం తీసుకువస్తాను. అప్పుడు అలాంటి నేరాలు చేయడానికి కూడా వాళ్లు భయపడతారు. సమాజంలో ఆ భయం రావాలి అని ఆమె అన్నారు. అదే సమయంలో పిల్లల భద్రత

విషయంలో తల్లిదండ్రులు కూడా జాగ్రత్తగా ఉండాలని వరలక్ష్మి సూచించారు. చిన్నారులకు చిన్నప్పటి నుంచే 'గుడ్ టచ్', 'బ్యాడ్ టచ్' గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. పిల్లలకు ధైర్యం ఇవ్వడం, ఏదైనా తప్పు జరిగితే చెప్పేలా వారికి నమ్మకం కల్పించడం ఎంతో ముఖ్యమని ఆమె అభిప్రాయపడ్డారు. ఇక వరలక్ష్మి శరత్‌కుమార్ నటించిన సరస్వతి సినిమా చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడుల నేపథ్యంలో రూపొందిన సామాజిక అంశాలతో కూడిన చిత్రంగా తెరకెక్కింది. ఈ సినిమాతో ఆమె దర్శకురాలిగా కూడా కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం ఈ సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

---




# త్రిషకు పార్తీబన్ క్షమాపణలు

ఇటీవల చెన్నైలో జరిగిన ఓ ఈవెంట్‌లో త్రిషను ఉద్దేశించి నటుడు, దర్శకుడు పార్తిబన్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. దీనిపై త్రిష కూడా పరోక్షంగా స్పందించడంతో ఆయన మరో పోస్ట్ పెట్టారు. ఈ విషయంలో జరిగినదంతా తప్పుగా భావించారు. ఇప్పుడు నాకు పశ్చాత్తాపపడటం తప్ప మరో మార్గం లేదని తన పోస్ట్‌లో రాశారు. దీంతో ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పడినట్లు అయింది.

అసలేం జరిగిందంటే.. గత కొన్ని రోజులుగా త్రిష ప్రేమకు సంబంధించిన రూమర్స్ వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆమె కోలీవుడ్ అగ్ర కథానాయకుడు విజయ్‌తో కలిసి ఓ వివాహ వేడుకకు హాజరుకావడం ఆ వార్తలకు మరింత బలం చేకూరింది. ఓ ఈవెంట్‌లో త్రిష గురించి పార్తిబన్ మాట్లాడుతూ.. ఆమె కొన్ని రోజులు ఇంట్లోనే ఉండటం మంచిది. ఎందుకంటే ఆమె బయటకు వస్తే ఎక్కడ లేని సమస్యలు వస్తున్నాయని అన్నారు. ఈ వ్యాఖ్యలపై త్రిష పరోక్షంగా స్పందించారు. 'చేతిలో మైక్ ఉంది కదా అని మాట్లాడితే కామెడీ అవ్వదు. అది కేవలం మూర్ఖత్వమే' అని పోస్ట్ పెట్టారు.



# సూపర్ మ్యాన్ తరహా స్టోరీతో అల్లు అర్జున్



అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ - మలయాళ దర్శకుడు బసిల్ జోసెఫ్ కలయికలో సినిమా ఎప్పట్నుంచో ప్రచారంలో ఉంది. సూపర్‌మ్యాన్ తరహా కథతో సినిమా తెరకెక్కే అవకాశం ఉన్నట్టు కూడా పరిశ్రమలో చర్చ సాగింది. అయితే అల్లు అర్జున్ వరుసగా తమిళ దర్శకుడు అట్లీ, లోకేశ్ కనగరాజ్‌లతో సినిమాలకు పచ్చజెండా ఊపడంతో, బసిల్ జోసెఫ్‌తో సినిమా గురించి చర్చకు బ్రేక్ పడింది. ఇటీవల జరిగిన అల్లు శిరీష్ పెళ్లి వేడుకకు బసిల్ జోసెఫ్ హాజరు కావడంతో మరోసారి ఆయన, అల్లు అర్జున్ కలయికలో సినిమా తెరపైకొచ్చింది. ఇద్దరూ కలిసి సినిమా చేయడం ఖాయమనే సంకేతాలు వచ్చినట్టైంది. బసిల్ జోసెఫ్ మలయాళంలో కథానాయకుడిగా నటిస్తూనే, దర్శకుడిగా పలు విజయాల్ని అందుకున్నారు.


# సల్మాన్‌కు జోడీగా నయనతార



దక్షిణాదిన అగ్రస్థానంలో ఉన్న కథానాయిక ఎవరంటే.. 'నయనతార' అని టక్కున చెప్పేస్తారు. పారితోషికం పరంగా కూడా నయనే నంబర్ వన్. ప్రస్తుతం ఆ భాష, ఈ భాష అని లేకుండా, అన్ని భాషల్లోనూ సినిమాలు చేస్తూ సత్తా చాటుతున్నది నయనతార. మెగాస్టార్‌తో ఆమె రీసెంట్ హిట్ 'మన శంకర వరప్రసాద్‌గారు' టాలీవుడ్ రీజనల్ సినిమాల్లో నంబర్‌వన్ హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం బాలకృష్ణ 'ఎన్‌బికె 111'లో కథానాయికగా నటిస్తున్నది నయనతార. ఇక తమిళంలో అయితే.. ఆమె చేతిలో చాలా సినిమాలున్నాయి. ఇదిలావుంటే.. రీసెంట్‌గా ఓ బాలీవుడ్ సినిమాకు నయన్ సైన్ చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్ హీరోగా రూపొందనున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి టాలీవుడ్ డైరెక్టర్ పైడిపల్లి వంశీ దర్శకుడు. దిల్‌రాజు నిర్మిస్తారట. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానున్నది. ఇక నయన్ నటించిన తమిళ చిత్రం 'ముక్తీ అమ్మన్' సమ్మర్‌లో విడుదల ౼కానుంది.

# చిత్ర పరిశ్రమలో ట్రోల్స్ పెద్ద పదం

### ఇప్పుడిప్పుడే అలవాటు పడుతున్నా



విమర్శల నుంచి నేను చాలా నేర్చుకున్నానంటోంది హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్. 'మేడ్ ఇన్ కొరియా' సినిమాతో త్వరలోనే వీక్షకులందరికీ కొరియా సంస్కృతిని పరిచయం చేసే తమిళ అమ్మాయిగా ఓటీటీలో సందడి చేయనుంది. ఈ సందర్భంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె సామాజిక మాధ్యమాల్లో తనపై వస్తున్న ట్రోల్స్ గురించి స్పందించింది. 'సోషల్ మీడియాలో 'ట్రోల్స్' అనేది చాలా పెద్ద పదం. గతం గురించి ఆలోచించడం నాకు ఇష్టం లేదు. కానీ, ఇది చిత్రపరిశ్రమ. అనిశ్చితమైన పరిస్థితులు ఎదురవుతాయి. ఇక్కడ ఎవరికైనా ఏదైనా జరగొచ్చు. నేను దాని నుంచే చాలా నేర్చుకున్నాను. సహజంగానే ట్రోల్స్ బాధించినా ఎదగడానికి తోడ్పడతాయి. కొన్నిసార్లు మీరు పడిపోతేనే పైకి రావడానికి అలాంటివి సహాయపడతాయి. నేను ఇలాంటి ప్రతికూల పరిస్థితులను సానుకూలంగా మార్చుకుంటూ కెరీర్‌ని ముందుకు తీసుకెళ్లాలనుకుంను' అని చెప్పింది. గతంలో ప్రియాంక తనపై కొందరు ఉద్దేశపూర్వకంగానే ట్రోల్స్ చేస్తున్నట్లు వెల్లడించిన సంగతి తెలిసిందే.


# చట్టం స్పోర్ట్స్

# టీమిండియాకు ఐసీసీ భారీ క్యాష్ ప్రైజ్



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో టీమిండియా విజేగా నిలిచింది. ఆదివారం అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఫైనల్లో న్యూజిలాండ్‌ను 96 పరుగుల తేడాతో చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 255 పరుగుల భారీ స్కోర్ చేయగా.. న్యూజిలాండ్ 159 పరుగులకు ఆలౌటైంది. ఈ గెలుపుతో డిఫెండింగ్ ఛాంపియన్‌గా టైటిల్ నిలబెట్టుకోవడంతో పాటు సొంతగడ్డపై ప్రపంచకప్ గెలిచిన టీమ్‌గా సరికొత్త చరిత్ర సృష్టించింది. టీమిండియాకు ఇది మూడో టీ20 ప్రపంచకప్ కావడం విశేషం. విశ్వవిజేతగా నిలిచిన టీమిండియాకు ఐసీసీ భారీ క్యాష్ ప్రైజ్ అందజేయనుంది. ఈ టోర్నీ కోసం ఐసీసీ మొత్తం 13.5 మిలియన్ డాలర్ల(రూ.120 కోట్ల) ప్రైజ్‌మనీ ప్రకటించింది. ఈ ప్రైజ్‌మనీని టోర్నీలో పాల్గొన్న జట్ల స్థానాల ఆధారంగా పంపిణీ చేయనున్నారు. ఛాంపియన్‌గా నిలిచిన భారత జట్టుకు ప్రైజ్‌మనీగా 3 మిలియన్ డాలర్లు(రూ.27.48 కోట్లు) దక్కనుంది. ఫైనల్లో రన్నరప్‌గా నిలిచిన న్యూజిలాండ్ జట్టుకు 1.6( రూ.14.65 కోట్లు) మిలియన్ డాలర్లు దక్కనుండగా.. సెమీ ఫైనల్‌లో ఓడిన జట్లకు 7,90,000 డాలర్ల(రూ.7.24 కోట్లు) ప్రైజ్‌మనీ లభించనుంది. సూపర్-8 చేరిన జట్లకు 380,000(రూ.3.48 కోట్లు) డాటర్లు, గ్రూప్ స్టేజ్‌లో జట్లకు 250,000(రూ.2.29 కోట్లు) ప్రైజ్‌మనీ దక్కనుంది. ఈ ప్రైజ్‌మనీ మొత్తం ఆటగాళ్లకు కాకుండా ఆయా దేశాల క్రికెట్ బోర్డుకు ఐసీసీ అందజేయనుంది. అయితే బీసీసీఐ ఈ ప్రైజ్‌మనీతో కలిపి విజేతగా నిలిచిన భారత జట్టుకు భారీ నజరానా ప్రకటించే అవకాశం ఉంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024లో విజేతగా నిలిచిన భారత జట్టుకు బీసీసీఐ ఏకంగా రూ. 125 కోట్ల భారీ క్యాష్ ప్రైజ్‌ను ప్రకటించింది. ఇందులో ఆటగాళ్లకు ఒక్కొక్కరికి రూ.5 కోట్లు ఇవ్వగా.. రిజర్వ్ ప్లేయర్స్‌కు రూ. కోటి నజరానా అందజేశారు. సపోర్ట్ స్టాఫ్ కూడా సమానంగా ప్రైజ్‌మనీ ఇచ్చారు. ఈసారి కూడా అదే రీతిలో బీసీసీఐ భారీ నజరానా ప్రకటించే అవకాశం ఉంది.

# గంభీర్ అన్‌స్టాపబుల్..



భారత క్రికెట్‌లో గౌతమ్ గంభీర్ పేరు మరోసారి మార్మోగిపోతోంది. టీమ్ఇండియా ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన కొద్ది కాలంలోనే అతను అద్భుతాలు సృష్టిస్తున్నాడు. అయితే మధ్యమధ్యలో తనపై అనేక విమర్శలు వచ్చినా అవేమి పట్టించుకోకుండా ముందుకు సాగాడు. తాజాగా అహ్మదాబాద్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్‌లో భారత్ ఘనవిజయం సాధించడంతో గంభీర్ ఖాతాలో ఒక అరుదైన ప్రపంచ రికార్డు చేరింది. రెండు విధాలుగా టీ20 వరల్డ్ కప్ గెలిచిన తొలి క్రికెటర్‌గా అతడు అరుదైన ఘనత సాధించాడు. గౌతమ్ గంభీర్ ప్రయాణం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. 2007లో జరిగిన మొట్టమొదటి టీ20 వరల్డ్ కప్ ఫైనల్ నెగ్గిన భారత జట్టులో అతడు సభ్యుడు. ఆ టోర్నీలో ప్లేయర్‌గా అద్భుత ఇన్నింగ్స్ ఆడి భారత్‌కు కప్పు అందించడంలో కీలక పాత్ర పోషించాడు. సరిగ్గా 19 ఏళ్ల తర్వాత, 2026లో అదే టోర్నీలో మళ్లీ టీ20 వరల్డ్?కప్?ను అందుకున్నాడు. అయితే ఈసారి కోచ్?గా ఆ ఘనత సాధించాడు. జట్టుకు కోచ్‌గా ఉంటు తన వ్యూహాలతో టీమ్ఇండియాను విజేత నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఇలా రెండు విభిన్న పాత్రల్లో ప్రపంచ ఛాంపియన్‌గా నిలవడం క్రికెట్?లో ఇదే తొలిసారి. దీనికి తోడు 2011 వన్డే వరల్డ్ కప్ విజేత జట్టులో కూడా గంభీర్ సభ్యుడిగా కీలకపాత్ర పోషించాడు. భారత సీనియర్ పురుషుల జట్టు కోచ్‌లలో ఇంతవరకు ఎవరికీ సాధ్యం కాని రికార్డును గంభీర్ అందుకున్నాడు. కేవలం రెండేళ్లలోపే రెండు ఐసీసీ ట్రోఫీలు (2025 ఛాంపియన్స్ ట్రోఫీ, 2026 టీ20 వరల్డ్ కప్) గెలిపించిన ఏకైక కోచ్‌గా నిలిచాడు. గతేడాది దుబాయ్‌లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో కివీస్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించిన భారత్, ఇప్పుడు అహ్మదాబాద్‌లో అదే కివీస్‌ను 96 పరుగుల తేడాతో చిత్తు చేసి వరుస విజయాలను అందుకుంది. ఈ రెండు భారీ విజయాల వెనుక గంభీర్ మాస్టర్ మైండ్ ఉందనడంలో సందేహం లేదు. గౌతమ్ గంభీర్ తన దూకుడు స్వభావంతో జట్టులో కొత్త ఉత్సాహాన్ని నింపాడు. సీనియర్లు, జూనియర్ల మధ్య సమన్వయం కుదురుస్తూ తీసుకున్న నిర్ణయాలు నేడు భారత్‌కు మరో కప్పు తెచ్చిపెట్టాయి. ముఖ్యంగా సంజు శాంసన్, అభిషేక్ శర్మ వంటి ఆటగాళ్లపై ఉంచిన నమ్మకం ఫైనల్ మ్యాచ్?లో సరైన ఫలితాన్ని ఇచ్చింది. వరుసగా రెండు ఐసీసీ ట్రోఫీలు గెలిచిన గంభీర్, భవిష్యత్తులో మరిన్ని విజయాలను టీమ్ఇండియాకు అందిస్తారని అభిమానులు ఆశిస్తున్నారు. కోచ్‌గా గంభీర్ ప్రయాణం అంత సాఫీగా ఏమీ సాగలేదు. ముఖ్యంగా టెస్టు ఫార్మాట్‌లో టీమ్ఇండియా వరుసగా ఎదుర్కొన్న కొన్ని వైఫల్యాలు విమర్శల వర్షం కురిపించాయి. సంప్రదాయ క్రికెట్‌లో కూడా అగ్రెసివ్ విధానాన్ని ప్రవేశపెట్టాలని గంభీర్ చేసిన ప్రయోగాలు ఆశించిన ఫలితాలను ఇవ్వకపోవడంతో, కోచింగ్ శైలిపై నెగిటివ్ కామెంట్స్ గట్టిగానే వచ్చాయి. సీనియర్ ఆటగాళ్లను పక్కన పెట్టి కుర్రాళ్లకు అవకాశం ఇవ్వడం వంటి కఠిన నిర్ణయాలు తీసుకున్నప్పుడు, అది జట్టు బలాన్ని దెబ్బతీస్తోందనే వాదనలు కూడా గట్టిగా వినిపించాయి. ఆ సమయంలో గంభీర్ వ్యూహాలు కేవలం పరిమిత ఓవర్ల క్రికెట్‌కే పరిమితమా అనే ప్రశ్నలు తలెత్తినా, అతను మాత్రం తన పంథాను మార్చుకోకుండా జట్టును ముందుకు నడిపించాడు. వరుస విమర్శలు ఎదురైనప్పటికీ గంభీర్ తనపై ఉన్న నమ్మకాన్ని వదులుకోలేదు. టెస్టుల్లో ఎదురైన ఆ ఒడుదొడుకుల నుంచే పాఠాలు నేర్చుకుని, వైట్ బాల్ క్రికెట్‌లో టీమ్ఇండియాను ఛాంపియన్? జట్టుగా నడిపిస్తున్నాడు. విమర్శలు వచ్చిన ప్రతిసారీ తనదైన శైలిలో సమాధానమిచ్చే గంభీర్, ఇప్పుడు ఏకకాలంలో రెండు ఐసీసీ ట్రోఫీలు అందించి అందరి నోళ్లు మూయించాడు. విమర్శలను విజయాలుగా మార్చుకోవడంలో ఆయనకు ఆయనే సాటి అని ఈ గెలుపుతో మరోసారి నిరూపించాడు. ప్రయోగాలు విఫలమైనా వెనకడుగు వేయకుండా, ఫైనల్?గా జట్టును ప్రపంచ విజేతగా నిలబెట్టిన గంభీర్ అసలైన 'మాస్టర్ మైండ్' అని క్రికెట్ పండితులు ఇప్పుడు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# టీమ్ఇండియా రికార్డుల సునామీ



అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో బ్యాడ్ సెంటిమెంటును బ్రేక్ చేసి టీమ్ఇండియా గర్జించింది. టాస్ ఎవరు గెలిస్తే వారేదే విజయం అనే మాటకు అసలైన జవాబు ఇచ్చింది. అయితే కేవలం టైటిల్ గెలవడమే కాదు, క్రికెట్ చరిత్రలో మున్నెన్నడూ లేని విధంగా రికార్డుల సునామీని సృష్టించింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో భారత జట్టు కివీస్‌ను 96 పరుగుల తేడాతో మట్టికరిపించి, తన ఆధిపత్యాన్ని చాటుకుంది. ఈ గెలుపుతో భారత్ కేవలం ఛాంపియన్‌గా నిలవడమే కాకుండా, గణాంకాల పరంగా ప్రపంచ క్రికెట్‌ను శాసించే స్థాయికి చేరుకుంది. ఒకే మ్యాచ్‌లో ఇన్ని రికార్డులు బద్దలవ్వడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లో తిరుగులేని బలాన్ని బయటపెట్టిన భారత్, ఈ టోర్నీ ద్వారా సాధించిన ఆ అరుదైన రికార్డులను సొంతం చేసుకుంది. ఈ టోర్నీలో టీమ్ఇండియా బ్యాటర్లు సిక్సర్లతో విరుచుకుపడ్డారు. మొత్తం టోర్నీలో భారత్ ఏకంగా 106 సిక్సర్లు బాదింది. టీ20 ప్రపంచకప్ చరిత్రలో ఒకే ఎడిషన్‌లో ఒక జట్టు ఇన్ని సిక్సర్లు బాదడం ఇదే మొదటిసారి. ఫైనల్ మ్యాచులో కూడా భారత్ దూకుడు ఏమాత్రం తగ్గలేదు. పవర్? ప్లేలోనే వికెట్ నష్టపోకుండా 92 పరుగులు చేసి వరల్డ్ కప్ చరిత్రలోనే అత్యధిక పవర్ ప్లే స్కోరును నమోదు చేసింది. ఈ అద్భుతమైన ఆరంభమే భారత్ భారీ స్కోరు సాధించడానికి బలమైన పునాది వేసింది. బ్యాటింగ్?లో భారత్ మెరుపు వేగంతో పరుగులు రాబట్టింది. కేవలం 4 ఓవర్లలోనే జట్టు యాభై పరుగుల మార్కును చేరుకుని, టీ20 వరల్డ్ కప్ నాకౌట్ మ్యాచులలో ఫాస్టెస్ట్ ఫిఫ్టీ రికార్డును నెలకొల్పింది. అక్కడితో ఆగకుండా, కేవలం 44 బంతుల్లోనే (7.2 ఓవర్లలో) జట్టు సెంచరీ పూర్తి చేసింది. దీంతో నాకౌట్ మ్యాచులలో వేగవంతమైన వంద పరుగుల రికార్డును కూడా తన ఖాతాలో వేసుకుంది. ఈ టోర్నీలో భారత్ ఏకంగా మూడుసార్లు 250కి పైగా స్కోర్లు సాధించి, ఒకే ఎడిషన్‌లో అత్యధిక సార్లు ఈ ఘనత సాధించిన జట్టుగా నిలిచింది. ఈ వరల్డ్ కప్?లో సంజు శాంసన్ బ్యాటింగ్?లో సరికొత్త రికార్డులను సృష్టించారు. టోర్నీ మొత్తంలో 321 పరుగులు చేసి, ఒకే టీ20 వరల్డ్ కప్ ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచారు. గతంలో విరాట్ కోహ్లీ పేరిట ఉన్న రికార్డును సంజు అధిగమించడం విశేషం. ఫైనల్ మ్యాచులో 89 పరుగులు చేసిన సంజు, వరల్డ్ కప్ ఫైనల్ చరిత్రలోనే అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడిగా మార్లన్ శామ్యూల్స్ (85) రికార్డును చెరిపివేశారు. సంజుకు తోడుగా అభిషేక్ శర్మ (52), ఇషాన్ కిషన్ (54) కూడా అర్ధ సెంచరీలతో కివీస్ బౌలర్లను చిత్తు చేశారు. ఫైనల్?లో న్యూజిలాండ్?పై 96 పరుగుల తేడాతో గెలిచిన భారత్, టీ20 వరల్డ్ కప్ ఫైనల్ చరిత్రలోనే పరుగుల పరంగా అతిపెద్ద విజయాన్ని నమోదు చేసింది. 256 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన కివీస్, జస్ప్రీత్ బుమ్రా (4 వికెట్లు), అక్షర్ పటేల్ (3 వికెట్లు) ధాటికి 159 పరుగులకే కుప్పకూలింది. భారీ స్కోరు సాధించడమే కాకుండా, బౌలింగ్?లో కూడా కివీస్?పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి భారత్ ఏకపక్షంగా ఈ మ్యాచును గెలుచుకుంది. ఒత్తిడిలో కివీస్ బ్యాటర్లు చేతులెత్తేయడం భారత్ కు కలిసి వచ్చింది. భారత జట్టు ఈ విజయంతో తన మూడవ టీ20 ప్రపంచకప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ప్రపంచంలో మూడు సార్లు ఈ ఘనత సాధించిన ఏకైక జట్టుగా టీమ్ఇండియా రికార్డు సృష్టించింది. అంతేకాకుండా, 2024లో టైటిల్ గెలిచిన భారత్, ఇప్పుడు మళ్లీ గెలిచి టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే వరుసగా రెండుసార్లు టైటిల్‌ను డిఫెండ్ చేసుకున్న తొలి జట్టుగా నిలిచింది. గతంలో ఏ జట్టుకూ సాధ్యం కాని ఈ అరుదైన ఫీట్‌ను సూర్య సేన సాధించి చూపింది. సొంత గడ్డపై ఆడుతూ ప్రపంచకప్ గెలిచిన మొట్టమొదటి ఆతిథ్య దేశంగా కూడా భారత్ ట్రెండ్ సెట్ చేసింది. వరుసగా రెండు టీ20 ప్రపంచకప్‌లు, ఒక ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన భారత్ ప్రస్తుతం గోల్డెన్ ఎరాలో కొనసాగుతోంది. అహ్మదాబాద్ వేదికగా పాత గాయాలను చెరిపేస్తూ, సరికొత్త రికార్డులతో ప్రపంచ ఛాంపియన్‌గా నిలవడం భారత క్రికెట్ కు ఒక చారిత్రాత్మక విజయం. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో యువ రక్తం ఉరకలేస్తున్న టీమ్ఇండియా, భవిష్యత్తులో మరిన్ని అద్భుతాలు చేయడానికి సిద్ధంగా ఉందని చెప్పవచ్చు. ఇక 2027లో వరల్డ్ కప్ కూడా అందుకోవాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. మరి ఆ టోర్నీకి టీమ్?ఇండియా ఎలా సిద్ధమవుతుందో చూడాలి.

# తిలక్ వర్మకు తెలంగాణ సర్కార్ బంపర్ ఆఫర్!



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో టీమిండియా విజేతగా నిలిచింది. అద్వితీయమైన ప్రదర్శనతో సరికొత్త చరిత్రను లిఖించింది. డిఫెండ్ ఛాంపియన్‌గా టైటిల్ నిలబెట్టుకోవడంతో పాటు సొంతగడ్డపై టీ20 ప్రపంచకప్ గెలిచిన జట్టుగా చరిత్రకెక్కింది. అహ్మదాబాద్ వేదికగా ఆదివారం జరిగిన ఫైనల్ పోరులో బ్యాట్‌తో పరుగుల వరద పారించి, బంతితో అలవోకగా న్యూజిలాండ్‌ను పడగొట్టేసిన సూర్యకుమార్ బృందం విశ్వవిజేతగా నిలిచింది. ఈ విజయం నేపథ్యంలో భారత ఆటగాళ్లపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) కూడా మరికాసేపట్లో భారీ నజరానాను ప్రకటించనుంది. ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు, క్రికెట్ అసోసియేషన్స్ కూడా తమ ఆటగాళ్లపై కనకవర్షం కురిపించనున్నాయి. ఈ క్రమంలోనే తెలంగాణకు చెందిన స్టార్ బ్యాటర్ తిలక్ వర్మకు కూడా కాంగ్రెస్ సర్కార్ నుంచి భారీ బహుమతి లభించనున్నట్లు క్రీడా వర్గాల్లో వార్తలు షికారు చేస్తున్నాయి. హైదరాబాద్ నుంచి టీ20 ప్రపంచకప్ విజయంలో భాగమైన తిలక్ వర్మ, సిరాజ్‌లను తెలంగాణ ప్రభుత్వం ఘనంగా సన్మానించనున్నట్లు తెలుస్తోంది. సిరాజ్‌కు గతంలోనే భారీ రివార్డ్ ప్రకటించిన నేపథ్యంలో తిలక్ వర్మకు ఈ సారి భారీ నజరానాతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వనున్నట్లు సమాచారం. ప్రస్తుతానికి ఈ విషయాలు అధికారికంగా వెల్లడి కాకపోయినా.. ఆ దిశగా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రపంచకప్ గెలిచిన తిలక్ వర్మ, సిరాజ్ ప్రస్తుతం జట్టుతో అహ్మదాబాద్‌లోనే ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోదీని భారత జట్టు కలిసే అవకాశం ఉంది. ఆ తర్వాత బీసీసీఐ నిర్వహించే విజయోత్సవ వేడుకల్లో జట్టు పాల్గొననుంది. బుధవారం లేదా గురువారం తిలక్ వర్మ, సిరాజ్ హైదరాబాద్ చేరుకునే అవకాశం ఉంది. ఈ ఇద్దరి ఛాంపియన్స్‌ను ఘనంగా స్వాగతం పలికేందుకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, తెలంగాణ సర్కార్ భారీ ఏర్పాట్లు చేస్తోంది. శంషాబాద్ విమానాశ్రయం నుంచి భారీ ర్యాలీ నిర్వహించేందుకు హెచ్‌సీఏ సిద్ధమైంది. అసాధారణ ప్రదర్శనతో తెలంగాణ గర్వపడేలా చేసిన తిలక్ వర్మ, మహమ్మద్ సిరాజ్‌లను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సన్మానించే అవకాశం ఉంది. ఈ సందర్భంగానే తిలక్‌కు ప్రభుత్వ ఉద్యోగంతో పాటు క్యాష్ ప్రైజ్, ఇంటి స్థలంను బహుమతిగా అందజేయనున్నారని టాక్ వినిపిస్తోంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024 గెలిచిన భారత జట్టులో భాగంగా ఉన్న సిరాజ్‌కు తెలంగాణ సర్కార్ డీఎస్పీ ఉద్యోగంతో పాటు జూబ్లీహిల్స్‌లో 600 గజాల నివాస స్థలాన్ని బహుమతిగా అందజేసింది. తిలక్ వర్మకు కూడా గ్రూప్-1 ఉద్యోగంతో పాటు ఇంటి స్థలం బహుమతిగా అందజేయవచ్చని స్పోర్ట్స్ సర్కిల్స్‌లో చర్చ జరుగుతోంది. ఇదిలా ఉంటే.. భారత విజయాన్ని కొనియాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. తిలక్ వర్మను ప్రత్యేకంగా కొనియాడారు. ఆసియా కప్ 2025 ఫైనల్లో భారత విజయంలో కీలక పాత్ర పోషించిన తిలక్ వర్మ.. సీఎం రేవంత్ రెడ్డిని కలవగా ప్రత్యేకంగా అభినందించారు. ఆ సమయంలోనే తిలక్ వర్మకు తెలంగాణ ప్రభుత్వం నజరానా ప్రకటిస్తుందని అంతా అనుకున్నారు. కానీ ప్రపంచకప్ గెలిపించాలని తిలక్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించనట్లు తెలుస్తోంది. ఈ టోర్నీలో తిలక్ వర్మ 9 మ్యాచ్‌ల్లో 154.47 స్ట్రైక్‌రేటుతో 207 పరుగులు చేశాడు. చివర్లో బ్యాటింగ్‌కు వచ్చి విలువైన పరుగులు అందించాడు.

# విషాదాన్ని అధిగమించి.. ఇషాన్ కిషన్ కీలక ఇన్నింగ్స్



ఒకానొక సమయంలో ఇండియా నేషనల్ టీంకు దూరమైన ఇషాన్ కిషన్, తన కష్టంతో తలరాతను మార్చుకున్నాడు. డొమెస్టిక్ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శన చేసిన తర్వాత అతనికి జాతీయ జట్టులో చోటు దక్కింది. ఇప్పుడు అతను పొట్టి ప్రపంచ కప్ విజేతగా నిలిచిన జట్టులో సభ్యుడు. న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో ఇషాన్ 25 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో హాఫ్ సెంచరీ (54 పరుగుల) ఇన్నింగ్స్ ఆడాడు. ఫైనల్ మ్యాచ్‌కు కేవలం ర2 రోజుల ముందే ఇషాన్ కుటుంబంలో ఇద్దరు వ్యక్తులు చనిపోయారు. మీడియా నివేదికల ప్రకారం, ఫైనల్‌కు రెండు రోజుల ముందు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇషాన్ కిషన్ సోదరి (కజిన్), బావ మతిచెందారు. కుటుంబంలో ఇంతటి భారీ విషాదం నెలకొన్నప్పటికీ, ఇషాన్ కిషన్ దేశానికే ప్రియారిటీ ఇస్తూ ఫైనల్లో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. తాను ఇంతటి బాధలో ఉన్నాననే విషయాన్ని అస్సలు తెలియనివ్వలేదు. ఇటీవల రింకూ సింగ్ తండ్రి కన్నుమూశారు. అక్కడ కార్యక్రమం నిర్వహించిన వెంటనే రింకూ వెంటనే జాతీయ జట్టు కోసం తిరిగి వచ్చి దేశానికి తొలి ప్రాధాన్యం ఇచ్చాడు.ఇషాన్ కిషన్ తండ్రి ప్రణవ్ పాండే మాట్లాడుతూ.. "మేం చాలా కష్టంలో ఉన్నాం. ఇషాన్‌కు కూడా ఇంటివి రావాలి అనిపించింది. కానీ ప్రపంచ కప్‌లో జాతీయ జట్టుకు ఆడాల్సి ఉన్న కారణంగా రాలేకపోయాడు. అతను తన బాధను దిగమింగుతూ జట్టు కోసం మంచి ఇన్నింగ్స్ ఆడాడు' అని తెలిపారు. ఈ విషాదం కారణంగానే ఇషాన్ కిషన్ తండ్రి ఫైనల్ మ్యాచ్‌ను చూసేందుకు అహ్మదాబాద్ రాలేదు. టీ20 ప్రపంచకప్‌లో ఇషాన్ బ్యాట్ ఝుళిపించి సత్తా చాటాడు. టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో అతను 4వ స్థానంలో నిలిచాడు. ఇషాన్ 9 మ్యాచ్‌ల్లోని 9 ఇన్నింగ్స్‌ల్లో 35.22 సగటుతో, 193.29 మెరుపు స్ట్రైక్ రేట్‌తో 317 పరుగులు సాధించాడు. టోర్నీలో ఇషాన్ కిషన్ 3 అర్ధ శతకాలు చేశాడు. షాన్ ఇప్పటివరకు తన టీ20 అంతర్జాతీయ కెరీర్‌లో 45 మ్యాచ్‌లు ఆడాడు. ఈ మ్యాచ్‌ల్లోని 45 ఇన్నింగ్స్‌ల్లో బ్యాటింగ్ చేస్తూ 1328 పరుగులు చేశాడు. అతడు ఒక్క సెంచరీ, 10 అర్ధ సెంచరీలు నమోదు చేశాడు.ఫస్ట్ బ్యాటింగ్ చేసిన భారత్ ఓపెనర్లు సంజూ శాంసన్ (89), అభిషేక్ శర్మ (52) తో పాటు వన్డ డౌన్ బ్యాటర్ ఇషాన్ కిషన్ హాఫ్ సెంచరీలతో 5 వికెట్ల నష్టానికి 255 పరుగులు చేసింది. 256 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ 19 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌట్ అయింది.

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999